# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
9-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:22

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## ఐదు రాష్ట్రాల్లో గెలుపు ఎవరిది?

సి ఓటర్ ఒపీనియన్ పోల్స్ లో సంచలన ఫలితాలు

హోరా హోరీగా సాగుతున్న అసెంబ్లీ ఎన్నికలు

2లో

## బెంగాల్లో గట్టి ఫైట్

పట్టు కోసం దీదీ.. పక్కా వ్యూహంతో బిజెపి

కోల్కత్తా నగరంలో 11 స్థానాలపైనే గురి

ఒపీనియన్ పోల్స్ లో బిజెపి ముందంజ.. అనూహ్యంగా పుంజుకున్న బిజెపి



**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్:** పశ్చిమ బెంగాల్లో గట్టిగానే ఫైట్ నెలకొంది. అధికార తృణమూల్ వర్సెస్ బిజెపి అన్నట్టు

# ఈసారి రేవంత్ టీమ్?





## మే నెలలో మంత్రివర్గ ప్రక్షాళన ఖాయం !

## క్యాబినెట్ నుంచి కొందరిని తొలగించే చాన్స్

- కొత్తగా తన వారిని తీసుకోనున్న సీఎం రేవంత్
- వచ్చే ఎన్నికలకు టీమ్ ను సిద్ధం చేసుకునే యోచన
- పెద్దసంఖ్యలో పోటీ పడుతున్న ఆశావహులు
- హైకమాండ్ ముద్ర కూడా ఉండే అవకాశం

తెలంగాణలో త్వరలో మంత్రివర్గ ప్రక్షాళన జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. క్యాబినెట్ లో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు ఖాళీలను భర్తీ చేయడం కాకుండా.. భారీ ప్రక్షాళన చేపట్టే యోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు చెబుతున్నారు. క్యాబినెట్లో ప్రస్తుతం ఉన్నవారి నుంచి కొందరిని తప్పించి.. తన మనుషులుగా చెప్పుకునే వారికి మంత్రి పదవులు కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.

“ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై రెండున్నరేళ్లు దాటిపోయింది. అయినా.. ఇప్పటికీ మంత్రివర్గం అసంపూర్తిగానే మిగిలిపోయింది. ఇంకా రెండు బెర్తులు ఖాళీగానే ఉన్నాయి. ఆశావహులు కూడా పెద్దసంఖ్యలో ఉండడంతో చాలాకాలంగా మంత్రివర్గ విస్తరణ పెండింగ్ లో పడుతూ వస్తోంది. అయితే ఇంకా ఆలస్యం చేసే అవకాశం లేదని, త్వరగా నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కూడా భావిస్తున్నట్లు సమాచారం. కానీ, ప్రస్తుతం ఐదు రాష్ట్రాల ఎన్నికలు జరుగుతున్నందున..

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్‌లోకి వైసీపీ సీనియర్లు!

జగన్ వైఖరిపై తీవ్ర అసంతృప్తి

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తర్వాత తీవ్ర నిర్ణయం

బొత్స, ధర్మానకు హస్తం హై కమాండ్ ఫోన్?



**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగన్మోహన్ రెడ్డి తరచు రాజధానుల స్టాండ్స్ మారుస్తున్నారు. ఇది ఎంత మాత్రం ఆ పార్టీ నేతలకు మింగుడు పడడం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నేతలు అయితే అగ్గి మీద గుగ్గిలం అవుతున్నారు. ఇలా అయితే రాజకీయాలు చేయలేమని తేల్చి చెబుతున్నారు.

# ఇరాన్‌తో యుద్ధానికి విరామం

## రెండు వారాల పాటు కాల్పుల విరమణ

- అమెరికా--ఇజ్రాయెల్, ఇరాన్ అంగీకారం
- యుద్ధానికి ముగింపుపై త్వరలో చర్చలు
- రేపు ఇస్లామాబాద్‌లో ప్రతినిధుల భేటీ!
- యురేనియంను స్వాధీనం చేసుకుంటాం: ట్రంప్
- లెబనాన్‌పై ఇజ్రాయెల్, ఇరాన్ నడుమ పీటముడి?
- ఆ దేశంపై దాడులు ఆపేది లేదన్న ఇజ్రాయెల్
- అలాగైతే చర్చల నుంచి తప్పుకుంటాం: ఇరాన్



**వాషింగ్టన్, (క్రైమ్ మిర్రర్):** గత 40 రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఇరాన్‌పై దాడులను రెండు వారాల పాటు ఆపేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

3లో



# వన్ ఛాన్స్!

## తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళి సై

మైలాపూర్ నియోజకవర్గం నుంచి బరిలోకి

ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవాలని గట్టి ప్రయత్నం

గవర్నర్ పోస్ట్ ను వదులుకున్న ఈ మహిళా నేత

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్ :**తమిళనాడు ఎన్నికల్లో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు తమిళి సై సౌందర రాజన్. వన్ ఛాన్స్ అంటూ ఎన్నికల బరిలో దిగారు. మైలాపూర్ నియోజకవర్గంలో ఈసారి ఆమె బిజెపి అభ్యర్థిగా రంగంలోకి దిగారు. అయితే సిట్టింగ్ సీటు తమదేనంటుంది

2లో



## వైసీపీకి కొడాలి నాని గుడ్ బై!

జగన్ మావిగన్ ప్రతిపాదన పై ఆగ్రహం

తమ రాజకీయ భవిష్యత్తు పణంగా పెడుతున్నారని ఆవేదన

పార్టీ కార్యకలాపాలకు దూరంగా మాజీమంత్రి

2లో

## ఎక్కడ ఎన్నికలు జరిగినా

# తెలంగాణయే ఏటీఎం

## ఢిల్లీకి గులంగిరి చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

- కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని

3లో



## చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్

2,3లో

## రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు

భూ యజమానులకు భరోసా

1.12 కోట్ల మందికి పట్టా దారులకు పాస్ పుస్తకాలు

ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం

# ఐదు రాష్ట్రాల్లో గెలుపు ఎవరిది?

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఎవరిది? బహుముఖ పోటీలో కలిసొచ్చేది ఎవరికి? ఎవరి ఓట్లు ఎవరు చీల్చుతారు? ఇప్పుడు ఉన్న అధికార పార్టీలే మరోసారి అధికారం చేపడతాయా? లేకుంటే విపక్షాలు అధికారంలోకి వస్తాయా? సర్వత్ర దీనిపైనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రిపోల్ సర్వేలతో సంస్థలు హల్చల్ చేస్తున్నాయి. ఇటువంటి తరుణంలో సీ ఓటర్ సంస్థ తన సర్వే ఫలితాలను వెల్లడించింది. ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎలా ఉన్నాయో ప్రకటించింది.

- ప్రస్తుతం తమిళనాడులో హోరాహోరీగా పోరు కొనసాగుతోంది. ఇక్కడ త్రిముఖ పోరు ఉంది. అయితే తాజా సర్వే ప్రకారం అధికార డిఎంకె ముందంజలో ఉంది. 41%తో ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. మరోవైపు అన్నాడీఎంకే కూటమి కూడా గట్టి పోటీ ఇస్తోంది. 38 శాతం ఓట్లతో రెండో స్థానంలో ఉంది. విజయ్ కొత్త పార్టీ టీవీ కేకు కనీస స్థాయిలో ఓట్లు మాత్రమే దక్కుతాయని తేలింది. సీట్లు విషయంలో మాత్రం పెద్దగా అవకాశాలు కనిపించడం లేదు.
- పశ్చిమ బెంగాల్లో పి ఎం సి వర్సెస్ బిజెపి అన్నట్టు పరిస్థితి ఉంది. కానీ తాజా సర్వే ప్రకారం పశ్చిమ బెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ముందంజలో ఉంది. 44 శాతం ఓట్లతో బలంగా కనిపిస్తోంది. మరోసారి అధికారంలోకి వచ్చేలా ఉంది. మరోవైపు భారతీయ జనతా పార్టీ 40 శాతం ఓటు బ్యాంకుతో గట్టి పోటీ ఇస్తోంది. అయితే ఇక్కడ లెఫ్ట్ పార్టీలతో పాటు కాంగ్రెస్ నామమాత్రం గానే ఉన్నట్లు స్పష్టమవుతోంది.
- మరోవైపు అస్సాంలో మరోసారి భారతీయ జనతా పార్టీ అధికారం చేజిక్కించుకునే ఛాన్స్ కనిపిస్తోంది. ఇక్కడ బిజెపికి ఏకంగా 48% జై కొట్టడం విశేషం. కాంగ్రెస్ కూటమి మాత్రం 35 శాతం ఓట్లు కె పరిమితం అయినట్టు కనిపిస్తోంది.
- కేరళలో ఈసారి అధికార మార్పిడి తప్పేలా లేదు. అధికార ఎల్డీఎఫ్ కు 36% మంది మాత్రమే జై కొట్టారు. విపక్ష యు డి ఎఫ్ కు 40 శాతం ఓట్లు దక్కేలా ఉన్నాయి. మొత్తానికైతే సి ఓటర్ ఒపీనియన్ పోల్ సంచలన సర్వే ఫలితాలను వెల్లడించింది.

# వన్ ఛాన్స్!

అధికార డిఎంకె. ఆ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే టి వేలు ఉన్నారు. అదే సమయంలో విజయ్ టీవీ కే పార్టీ అభ్యర్థితో పాటు ఎన్టికె అభ్యర్థులు రంగంలోకి దిగారు. ఈ బహుముఖ పోటీలో గెలుపు ఎవరిది అనేది తేల్చడం కష్టం.

అత్యంత పురాతన ప్రాంతం..

తమిళనాడు రాజధాని చెన్నైలో అత్యంత పురాతన ప్రాంతాల్లో మైలాపూర్ నియోజకవర్గం ఒకటి. అయితే ఈ నియోజకవర్గంలో అన్నాడీఎంకేకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఏడుసార్లు ఇక్కడ ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. డీఎంకే రెండుసార్లు మాత్రమే గెలిచింది. 2021 లో డీఎంకే అభ్యర్థిగా టీ వేలు విజయం సాధించారు. చివరిసారిగా 2001లో బిజెపి అభ్యర్థి ఇక్కడ విజయం సాధించారు. సీనియర్ నేతగా ఉన్న కేఎన్ లక్ష్మణ్ గెలిచారు. అయితే ఇన్నాళ్లకు బిజెపి అభ్యర్థి గా పోటీలో దిగుతున్న తమిళ సై సౌందర రాజన్ తప్పకుండా గెలుపొందుతానని ధీమాతో ఉన్నారు. అందుకు తన గవర్నర్ పోస్ట్ ను కూడా ఆమె వదులుకున్నారు.

**ఇది పరిస్థితి..**

మైలాపూర్ నియోజకవర్గంలో 1,94,731 మంది ఓటర్లు ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు అధికం. ఇక్కడ పురుషులు 93,017 ఉండగా మహిళలు 1,01,691 మంది ఉన్నారు. ప్రధానంగా మత్స్యకార సామాజిక వర్గం అధికం. బ్రాహ్మణ సామాజిక వర్గం ఓట్లు కూడా కీలకం. అందుకే ఇక్కడ గెలుపు అనేది ఎవరికి సాధ్యమో చెప్పలేని పరిస్థితి. డీఎంకే పాలనలో సమస్యలు పరిష్కారం కాలేదు అన్న విమర్శలు ఉన్నాయి. దీంతో ఇది తమిళసైకి కలిసి వచ్చే అంశం.

**బిజెపిలో అంచెలంచలుగా..**

తమిళి సై.. కేవలం తమిళనాడుకే కాదు. తెలంగాణతో పాటు పుదుచ్చేరికి కూడా ఆమె సుపరిచితురాలు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి బిజెపిలో పని చేస్తూ వస్తున్నారు. తమిళనాడు రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా కూడా వ్యవహరించారు. అయితే ఒక్కసారైనా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవాలన్నది ఆమె టార్గెట్. 2006తో పాటు 2011 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆమెకు ఓటమి ఎదురైంది. 2009 సార్వత్రిక ఎన్నికలతో పాటు 2019 ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అదృష్టం దక్కలేదు. ఆమె సేవలను గుర్తించిన బిజెపి హై కమాండ్ తెలంగాణ గవర్నర్ పోస్టు ఇచ్చింది. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గా కూడా ఆమె వ్యవహరించారు. అయితే ఒక్కసారైనా ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవాలని ఆమె బలంగా భావించారు. అందుకే గవర్నర్ పోస్ట్ ను సైతం వదులుకున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. మరి మైలాపూర్ నియోజకవర్గ ప్రజలు ఆమెకు ఛాన్స్ ఇస్తారో లేదో చూడాలి.

# చేనేతలో టెండర్ల విధానం రద్దు చేయండి

హైదరాబాద్,ఏప్రిల్8: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎప్-130ఏ సూపర్ హెర్క్యులస్ పైనల్ అసెంబ్లీ లైన్ను ఏర్పాటు చేయనున్న లాక్హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# ఈసారి రేవంత్ టీమ్?



(మొదటి పేజీ తరువాయి)

అధిష్ఠానం పూర్తిగా ఆ ఎన్నికలపైనే దృష్టి పెట్టింది. ఆ ఎన్నికలు ముగిశాక రేవంత్ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుండవచ్చని భావిస్తున్నారు. అయితే ఈసారి జరగబోయేది మంత్రివర్గ విస్తరణ కాదని, ప్రక్షాళన అని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో పలువురికి ఉద్వాసన పలకనున్నట్లు, వారి స్థానంలో తనవాళ్లు అనుకున్న వారిని క్యాబినెట్లోకి తీసుకోనున్నట్లు సమాచారం. రెండున్నరేళ్ల తరువాత జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిగా తన టీమ్ తోనే వెళ్లే యోచనలో సీఎం రేవంత్ ఉన్నట్లు చెబుతున్నారు. అయితే అంతా ఆయన అనుకున్నట్లుగా జరుగుతుందా? లేదా? అన్నదానిపై మాత్రం సందేహాలున్నాయి.

**అధిష్ఠానం ముద్రతోనే..:** సాధారణంగా కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రులకు కీలక విషయాలలో పూర్తిగా స్వేచ్ఛ ఇవ్వరని చెబుతారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అయినందున.. నిర్ణయాలన్నీ ఢిల్లీ స్థాయిలో జరుగుతాయి. పైగా అన్ని వైపుల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పెద్దలు మంత్రి వర్గ విస్తరణ వంటి వాటిలో ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటారు. ఎంతటి దిగ్గజ నేత సీఎం గా ఉన్నా కాంగ్రెస్ లో జరిగేది ఇదే. ఇక రెండున్నర ఏళ్ళకు దగ్గర పడుతున్న తెలంగాణా కాంగ్రెస్ లో మంత్రి వర్గ విస్తరణ ఆశలు బాగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నాయి. ఏకంగా శాసనసభ, శాసన మండలిలో బడ్జెట్ సమావేశాలలో కొందరు నేతలు ప్రభుత్వం తీరుపై విమర్శలు చేయడానికి కారణంగా కూడా మంత్రి పదవులు దక్కకపోవడమేనని అంటున్నారు.

అయితే ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా హడావుడిగా మంత్రివర్గంలోకి తీసుకున్న అజారుద్దీన్ ఏ సభలోనూ సభ్యుడు కారు, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ దక్కకపోతే ఆయన పదవి కూడా పోతుంది. మళ్ళీ ఆయనకే ఆ పదవి ఇవ్వాలన్నా మంత్రి వర్గ విస్తరణ జరపాల్సి ఉంది. అంతేకాకుండా కొందరు మంత్రుల పనితీరుపై అసంతృప్తి ఉందని అంటున్నారు. మరి కొన్ని చోట్ల ధీటైన వారిని తీసుకోవాలని, సామాజిక సమీకరణలు, రాజకీయ ఎత్తుగడలను పాటిస్తూ మంత్రివర్గ కూర్పు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నారని అంటున్నారు. మరోవైపు కనీసం ఆరేడు మందిని కొత్తగా తీసుకోవచ్చునని ప్రచారం సాగుతోంది. కానీ, దానికి మూడింతలు పైగా ఆశావహులు రేసులో ఉన్నారు.

**మే నెలలో విస్తరణ..**

అన్నీ అనుకున్నట్లు జరిగితే మే నెలలో మంత్రివర్గ ప్రక్షాళన జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఈ విషయంలో రేవంత్ దూకుడుగాన వ్యవహరించవచ్చు. అప్పుడు సీనియర్లలో ఎవరెవరికి ఉద్వాసన పలుకుతారోనన్న చర్చ మొదలైంది. ఉమ్మడి జిల్లాల వారీగా రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటివరకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ధీంతో ఈ రెండు జిల్లాలకు చెందిన నేతలకు చోటు కల్పిస్తూనే.. కొందరు సీనియర్లను తప్పిస్తారని అంటున్నారు. కానీ, ఎవరిని కదిలించినా.. అది మొదటికే మోసం వచ్చే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు కూడా ఉన్నాయి. మరి ఈ పరిస్థితులను రేవంత్ ఎలా అధిగమిస్తారన్నది వేచి చూడాల్సిందే.

## సొంత టీమ్ తో వెళితేనే..

తెలంగాణా రాష్ట్రానికి 2028 చివరిలో ఎన్నికలు ఉన్నాయి. కేంద్రంలోని మోదీ సర్కారు ప్రయత్నాల్లో భాగంగా జమిలి ఎన్నికలు వస్తే మాత్రం 2029 ఏప్రిల్, మే నెలల్లో జరిగే అవకాశం ఉంటుంది. అంటే ఎటొచ్చీ రెండున్నరేళ్ల సమయం మాత్రం ఉంది. దీంతో ఇప్పటి నుంచి గట్టిగా సర్దుకుంటే పార్టీని మరోసారి అధికారంలోకి తేగలమని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అంటున్నారు. అందుకోసం తన బృందాన్ని తయారు చేసుకోవాలని చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే తనదైన క్యాబినెట్ రూపకల్పనకు కసరత్తు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. నిజానికి ప్రస్తుతం ఉన్నది రేవంత్ రెడ్డి కోరుకున్న క్యాబినెట్ కాదన్న విషయం అందరికీ తెలిసిందే. ముఖ్యమంత్రి పదవికి తనతో పోటీ పడిన సీనియర్లందరినీ మంత్రివర్గంలోకి తీసుకోవడం ద్వారా ఇప్పటివరకు నెట్టుకొస్తున్నారు. ఆ తరువాత వచ్చి చేరిన మంత్రుల్లో ఒకరిద్దరు మాత్రమే రేవంత్ చాయిస్ అయ్యారు. కానీ, అదే సీనియర్లతో తాను మిగిలిన పదవీ కాలమంతా కొనసాగాల్సి వస్తే.. తన ఆలోచనల్ని అమలు చేయలేనని, తన సొంత టీమ్ ఉంటేనే మరోసారి రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకు రాగలనని అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డి చెబుతున్నారట. అధిష్ఠానం కూడా ఈ విషయంపై ఆలోచన చేస్తోందట. పైగా, దేశంలో ఎక్కువ సంఖ్యలో రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో లేకపోవడంతో రేవంత్ చెప్పిన మాటను కూడా వినాల్సిన పరిస్థితి హైకమాండ్కు ఏర్పడినట్లు చెబుతున్నారు. అంతేకాకుండా కేరళ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపెయినర్ గా వ్యవహరిస్తూ తన ప్రచారంతో హైకమాండ్ దృష్టిని గట్టిగానే ఆకర్షిస్తున్నారు. కేరళలో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే ఆ క్రెడిట్లో రేవంత్ కు కూడా భాగస్వామ్యం దక్కుతుంది. దీంతో హైకమాండ్ వద్ద ఆయన పరపతి మరింత పెరుగుతుంది. దాంతో 'తన టీమ్' అనే ప్రతిపాదన అమలయ్యే అవకాశాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌లోకి వైసీపీ సీనియర్లు!

(మొదటి పేజీ తరువాయి)



ప్రధానంగా సీనియర్ నేతలుగా ఉన్న బొత్స, ధర్మాన ప్రసాదరావు లాంటి నేతలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వీరు తీవ్ర నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటే మాత్రం వీరు ఆ పార్టీ వైపు అడుగులు వేయడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. జగన్మోహన్ రెడ్డి చర్యలతో విసిగి వేసారి పోయిన ఈ నేతలు ఆయనతోనే కొనసాగితే రాజకీయంగా డ్యామేజ్ పడడం ఖాయమని ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

**కాంగ్రెస్ అనుకూల పవనాలు..**

దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం,తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే కేరళ తో పాటు తమిళనాడులో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే మాత్రం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తాయి. పశ్చిమ బెంగాల్లో మరోసారి మమతా బెనర్జీ గెలుపొందితే బిజెపి వ్యతిరేక పవనాలు ఖాయం. అందుకే ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి కీలకం. సానుకూల ఫలితాలు వస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏపీపై దృష్టి పెట్టే అవకాశం ఉంది. కేరళలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ గా ప్రచారం చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. అక్కడ కానీ కాంగ్రెస్ గెలుపొందితే రేవంత్ తదుపరి టార్గెట్ ఆంధ్ర ప్రదేశ్. మరోవైపు తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అంటే దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ తప్ప అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం చేపడితే ఆ ప్రభావం ఏపీ పై ఉంటుంది.

**అధినేత వైఖరి నచ్చక..**

ప్రస్తుతం ఏపీలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలు బాగుండడం లేదు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ పొందుకుంటే వైసీపీలో సీనియర్లుగా ఉన్న ఒక్కప్పటి కాంగ్రెస్ నేతలు మనసు మార్చుకోవడం ఖాయం. అందుకే ఇప్పుడు ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కోసం వైసీపీ సీనియర్ నేతలు ఎదురుచూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ సైతం వైసీపీ సీనియర్లకు టచ్ లోకి వచ్చినట్లు టాక్ నడుస్తోంది. పైగా కాంగ్రెస్ పార్టీలో ఉండే స్వేచ్ఛ గురించి వారికి తెలుసు. స్వతంత్రంగా వ్యవహరించవచ్చు కూడా. ముఖ్యంగా విశాఖను పాలన రాజధానిగా ప్రకటించిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు మావిగన్ అంటున్నారు. అయితే విశాఖపట్నం రాజధానిగా గొప్పగా ప్రచారం చేసుకున్న ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ ఇప్పుడు జగన్ వైఖరి పై ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పుంజుకుంటే.. వారు ఆ పార్టీలో చేరడం ఖాయమన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో ఉంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# బెంగాల్లో గట్టి ఫైట్

పరిస్థితి మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల వేడి తారా స్థాయికి చేరింది. పట్టు నిలుపుకునేందుకు అధికార టీఎంసీ.. పట్టు పెంచుకునేందుకు పక్కా వ్యూహంతో బిజెపి వేస్తున్న అడుగులు ఉత్కంఠ భరితంగా మారాయి. ప్రస్తుతానికైతే అధికార పార్టీకి సానుకూలత ఉంది. కానీ బిజెపి అనుసరిస్తున్న సరికొత్త అర్బన్ వ్యూహాల తో పోరు ఉత్కంఠ భరితంగా మారుతోంది. ముఖ్యంగా కోల్కత్తా నగరంలో పొలిటికల్ పోరు పతాక స్థాయికి చేరింది.పశ్చిమ బెంగాల్ రాజకీయ, సాంస్కృతిక సిగలో ప్రధాన కేంద్రంగా నిలిచింది కోల్కత్తా. నగరంలో 11 అసెంబ్లీ నియోజకవర్గాలు విస్తరించి ఉన్నాయి. వీటి పైనే ప్రధానంగా దృష్టిపెట్టాయి అధికార టీఎంసీ, విపక్ష బిజెపి. అయితే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం. ఇక్కడ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి, బిజెపి కీలక నేత సువెందు అధికారికి మధ్యనేరుగా కురుక్షేత్రం నెలకొంది. ఇక్కడ ఫైట్ నువ్వా నేనా అన్నట్టు ఉంది.

**అధికార పార్టీకి సవాల్..**

గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే రాజధాని కోల్కత్తా నగరంలో అధికార పార్టీకి గట్టిగానే సవాల్ ఉండబోతోంది. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టం అవుతుంది. పాలనాపరమైన లోపాలకు తోడు పట్టణ ఓటర్లలో చైతన్యం ఎక్కువ. అందుకే రగులుతున్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మార్చుకోవాలని బిజెపి భావిస్తోంది. అయితే ఈసారి కోల్కత్తా నగరంలో ఏ పార్టీకి కూడా పూర్తిస్థాయిలో విజయం దక్కి అవకాశాలే లేవు. టీఎంసీ కి క్షేత్రస్థాయిలో బలమైన సంస్థగత నిర్మాణం ఉంది. అయితే అదే సమయంలో భారతీయ జనతా పార్టీ గణనీయంగా పుంజుకుంది. బిజెపి పుంజుకున్నప్పటికీ టీఎంసీ బలం తగ్గే పరిస్థితి లేదన్నది విశ్లేషకుల మాట. ఆ పార్టీకి పటిష్టమైన నెట్వర్క్ ఉంది. పట్టణ ప్రాంతాల్లో నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. దక్షిణ కోల్కత్తాలో మమతా బెనర్జీకి వ్యక్తిగత ఆదరణతో పాటు చరిష్మ ఉంది. ప్రధానంగా భవానీపూర్, బల్లిగంజ్, ఉత్తర కోల్కత్తాలోని పలు ప్రాంతాల్లో టిఎంసి అత్యంత బలంగా కనిపిస్తోంది.



**బిజెపి స్పెషల్ ఫోకస్..**

గత అనుభవాల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ కోల్కత్తా నగరంపై ప్రధానంగా దృష్టి పెట్టింది. ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాలపైనే ఆ పార్టీ ఫోకస్ చేస్తూ వచ్చింది. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కోల్కత్తా నగరం పై కూడా ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించింది. నగరంలోని మౌలిక సదుపాయాల కొరత, ఉద్యోగాల సృష్టి, పౌర సమస్యలను ఎత్తిచూపుతూ నిర్దిష్ట నియోజకవర్గాలను లక్ష్యంగా చేసుకుంది. అందుకు తగ్గట్టుగా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. కోల్కత్తా నగరంలోని కీలక నియోజకవర్గం దక్కించుకోవడం ద్వారా అధికారం చేపట్టాలన్నది బిజెపి ఆలోచన. ప్రస్తుతం ఒపీనియన్ పోల్స్, గత ఎన్నికల చరిత్ర చూస్తుంటే మాత్రం అధికార టీఎంసీకి అనుకూలంగా కనిపిస్తోంది. కానీ బిజెపి కూడా అనూహ్యంగా బలపడుతున్నట్టు భావిస్తోంది. మరి ఫలితం ఎలా ఉండబోతుందో చూడాలి.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

(మొదటి పేజీ తరువాయి)

సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి

# వైసీపీకి కొడాలి నాని గుడ్ బై!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అసంతృప్తితో ఉన్నారా? జగన్ వైఖరి పై ఆగ్రహంగా ఉన్నారా? రాజధానుల విషయంలో తరచూ మాట మార్చుతుండడాన్ని సహించలేకపోతున్నారా? ఇలా అయితే వైసీపీలో కొనసాగలేనని తేల్చి చెప్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత కొద్దిరోజులుగా ఆయన రాజకీయాల్లో కనిపించకపోవడంతో ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

**ప్రతికూలతే అధికం..**

ఇటీవల జగన్మోహన్ రెడ్డి మావిగన్ రాజధాని ప్రతిపాదన తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిర్ణయం పై అనుకూలత కంటే ప్రతికూలత అధికంగా ఉంది. ప్రధానంగా కృష్ణా తో పాటు గుంటూరు జిల్లాలో ప్రజలు బాహటంగానే విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆ రెండు జిల్లాల్లో వైసీపీ నేతలు పూర్తి ఇరకాటంలో పడ్డారు. ముఖ్యంగా కొడాలి నాని జగన్ నిర్ణయం పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అమరావతికి జగన్ వ్యతిరేకం అంటే వ్యతిరేకించాం.. మూడు రాజధానులు అంటే సమర్ధించాం.. ఇప్పుడు కొత్తగా ఈ మావిగన్ ప్రతిపాదన ఏంటి? అంటూ కొడాలి నాని తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమ రాజకీయ భవిష్యత్తుతో ఆటలు ఆడుకుంటున్నారని ఆయన అధినేతపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నట్లు సమాచారం.

**అప్పట్లో మద్దతు..**

2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే అమరావతి అంతర్భాగంగా ఉన్న కృష్ణా జిల్లాకు చెందిన నేతగా కొడాలి నాని జగన్మోహన్ రెడ్డికి బలంగా మద్దతు తెలిపారు. తన ప్రాంతంలో వ్యతిరేకత వస్తుందని తెలిసినా జగన్మోహన్ రెడ్డి నిర్ణయానికి అండగా నిలబడ్డారు. పైగా అమరావతి తో పాటు తన సొంత సామాజిక వర్గంపై కూడా కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయి. అయితే అందుకు 2024 ఎన్నికల్లో కొడాలి నాని మూల్యం చెల్లించుకున్నారు. ఇప్పటికీ కూడా ఆయన రాజకీయంగా యాక్టివ్ కాలేకపోయారు. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి కొత్తగా మావిగన్ ప్రతిపాదన తేవడంపై కొడాలి నాని తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. ఇలా అయితే పార్టీలో కొనసాగలేమని కూడా తేల్చి చెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. తమ రాజకీయ భవిష్యత్తును పణంగా పెట్టి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలబెడితే.. ఆయన తిరిగి తమకు పొలిటికల్ భవిష్యత్తు లేకుండా చేస్తున్నారని అనుచరుల వద్ద కొడాలి నాని బాధపడుతున్నారట. కూటమి ప్రభుత్వం ఒకవైపు టార్గెట్ చేస్తుండగా.. జగన్ రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో జరుగుతున్న వైఫల్యం గురించి నాని అంతర్మధనంలో ఉన్నట్లు సమాచారం.

**సొంత సామాజిక వర్గానికి వ్యతిరేకం..**

కొడాలి నాని కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత. అయితే ఆ సామాజిక వర్గానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచారు. జగన్ కష్టకాలంలో ఉన్న ప్రతిసారి నాని అండగా నిలబడిన సందర్భాలే అధికం. అయితే జగన్ కోసం లేనిపోని ఇబ్బందులు తెచ్చుకున్నాను అన్న బాధ కొడాలి నాని లో ఉందట. ఇప్పుడు మావిగన్ ప్రతిపాదనతో కొడాలి నాని చాలా ఆగ్రహంతో రగిలిపోతున్నట్లు ప్రచారం సాగుతోంది. జగన్ మావిగన్ ప్రతిపాదన తర్వాత కొడాలి నాని ఇంతవరకు స్పందించకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. మరి కొడాలి నాని ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పు

### భూ యజమానులకు భరోసా

### 1.12 కోట్ల మందికి పట్టా దారులకు పాస్ పుస్తకాలు

### ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం

అమరావతి,ఏప్రిల్: రాష్ట్రంలో భూ యజమానులకు, పేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రెవెన్యూ శాఖపై జరిపిన సమీక్షలో సుమారు 75 లక్షల మందికి ప్రయోజనం చేకూరేలా పలు నిర్ణయాలు తీసుకున్నారు. భూములు విముక్తి నుంచి రిజిస్ట్రేషన్ల సరళీకరణ వరకు సీఎం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రెవెన్యూ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూములు రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. 2027 మార్చి నాటికి రీసర్వే 2.0 పూర్తి చేసి, 1.12 కోట్ల మంది పట్టా దారులకు కొత్త పాస్ పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. దీని వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను సెక్షన్ 22-ఎజాబితా నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఇతర సర్వీస్ ఇనాంలలో ఉన్న మరో లక్ష ఎకరాల భూములకు కూడా విముక్తి కల్పించనున్నారు. ఈ ప్రక్రియను చట్టబద్ధం చేసేందుకు ప్రత్యేకంగా ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2016 కంటే ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీం కింద పట్టాలు పొందిన పేదలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఇకపై ప్రతి ఇంటికి రిజిస్ట్రేషన్ చేయించుకునే సౌకర్యం కల్పించనున్నారు. దీని ద్వారా సదరు ఆస్తులకు అమ్ముకోవడానికి, వారసులకు గిఫ్ట్ డీడ్ రూపంలో ఇవ్వడానికి లబ్దిదారులకు పూర్తి హక్కులు లభిస్తాయి. ఫ్రీ హోల్డ్ కింద అర్హత కలిగిన 9.25లక్షల ఎకరాల భూములపై ఆయా యజమానులకు త్వరలోనే పూర్తి స్థాయి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు సీఎం ప్రకటించారు. భూ రికార్డుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని సీఎం స్పష్టం చేశారు. అంతేకాదు, రికార్డులను ట్యాంపరింగ్ చేయడానికి బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ఆదేశించారు.

# ఇరాన్‌తో యుద్ధానికి విరామం

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ -అమెరికా, ఇజ్రాయెల్ దేశాల మధ్య యుద్ధం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఇరాన్, అమెరికాల మధ్య 15 రోజుల సీజ్ ఫైర్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై ట్రంప్ తన సొంత సోషల్ మీడియా 'ది ట్రూత్'లో వరుస పోస్టులు పెడుతున్నారు. తాజాగా, 'ప్రపంచ శాంతికి ఇది గొప్ప రోజు. ఇరాన్‌తో పాటు ఇతర దేశాలు కూడా శాంతి కోరుకుంటున్నాయి. హోర్ముజ్ జలసంధిలో ట్రాఫిక్ క్లియరెన్స్‌కు సహకరిస్తాం' అని రాసుకొచ్చారు. అమెరికా సీజ్ ఫైర్ నిర్ణయానికి ఇజ్రాయెల్ కూడా మద్దతు తెలిపింది. లెబెనాన్ విషయంలో మాత్రం వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా దేశాల మధ్య సీజ్ ఫైర్ ఒప్పందం జరిగినా కూడా హోర్ముజ్ విషయంలో ఇరాన్ మాత్రం వెనక్కు తగ్గటం లేదు. ఇప్పటికీ ఇరాన్ నియంత్రణలోనే హోర్ముజ్ జలసంధి ఉంది. హోర్ముజ్‌లో షిప్పుల నుంచి ఇరాన్ భారీ మొత్తంలో టోల్ వసూలు చేస్తోంది. టోల్ ఫీజు ఆదాయాన్ని పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తామని అంటోంది. పాకిస్థాన్ ప్రధాని సూచనల మేరకే గడువును పొడిగించినట్టు ట్రంప్ తెలిపారు. అయితే కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించడం వెనుక చైనా కీలక పాత్ర పోషించిందని వార్తలు వస్తున్నాయి. 'కాల్పుల విరమణపై చర్చలు జరపడానికి టెహ్రాన్‌ను ఒప్పించడంలో చైనా ప్రమేయం ఉందా' అని విలేకరులు ప్రశ్నించినపుడు 'అవుననే అనుకుంటున్నా. నేను కూడా విన్నాను' అని ట్రంప్ పేర్కొన్నారు. ఈ ఏడాది మే నెలలో చైనా పర్యటనకు ట్రంప్ వెళ్లబోతున్నారు. ఆ సమయం లోపునే ఈ యుద్ధం ముగిసిపోవాలని చైనా భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పాకిస్థాన్, టర్కీ, ఈజిప్టు వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌ను శాంతి మార్గం వైపు నడిపించడంలో చైనా నిశబ్దంగా పని చేసిందని వార్తలు వస్తున్నాయి. ఇరాన్ యుద్ధంలో బీజింగ్ పాత్రపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా జారీ చేయలేదు. నిజానికి ఈ యుద్ధం ఆగడం చైనాకు కూడా చాలా కీలకం. ఎందుకంటే చైనాకు ఇరాన్ ప్రధాన ఆయిల్ సరఫరాదారు. హోర్ముజ్ జలసంధి మూసి వేసి ఉండడం చైనా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే శాంతి చర్చల విషయమై చైనా అధికారులు నేరుగా ఇరాన్ నాయకులతోనే సంప్రదింపులు జరిపినట్టు సమాచారం. ఏదేమైనా, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చైనా ప్రభావం మరింత పెరుగుతుందనేందుకు ఈ పరిణామం కీలక సంకేతం. ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్రం మరోసారి అడ్వైజరీ జారీ చేసింది. వెంటనే ఆ దేశం నుంచి బయటపడాలని సూచించింది. ప్రస్తుత పరిణామాల దృష్ట్యా ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. రాయబార కార్యాలయాన్ని ముందుగా సంప్రదించకుండా.. ఏ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోకి రావొద్దని పౌరులను హెచ్చరించింది. అలాగే కొన్ని హెల్ప్‌లైన్ నంబర్లను షేర్ చేసింది. ఇరాన్-అమెరికా (ఎసజీని-జాం) రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ కావడం గమనార్హం. నిన్న రాత్రి కూడా కేంద్ర విదేశాంగశాఖ అడ్వైజరీ జారీ చేసింది. అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. ఇళ్లల్లోనే ఉండాలని, అన్ని విద్యుత్, సైనిక స్థావరాలు, బహుళ అంతస్తుల భవనాలకు దూరంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం యుద్ధం తాత్కాలికంగా ఆగడంతో స్వదేశానికి రావాలనుకునేవారికి ఇదొక అవకాశంగా మారింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులకు ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీ బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇరాన్‌లో ఉన్న భారతీయులు వెంటనే దేశం విడిచి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. అవసరమైతే భారత రాయబార కార్యాలయం సహాయం తీసుకోవాలని తెలిపింది. తాము సూచించిన మార్గాల్లో మాత్రమే దేశాన్ని వీడాలని ఎంబసీ ఆదేశించింది. ఎంబసీని సంప్రదించకుండా.. పర్మిషన్ తీసుకోకుండా అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లరాదని హెచ్చరించింది. ఈ మేరకు ఎంబసీ బుధవారం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ఇరాన్‌తో కాల్పుల విరమణపై అమెరికా డీల్ కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ప్రకటన చేశారు. ప్రపంచ శాంతికి ఇది గొప్ప దినం అన్నారు. ఇరాన్ ఇదే కోరుకుంటోందన్నారు. తాజా వార్‌లో ఇరాన్ చాలా దెబ్బతిన్నట్లు చెప్పారు. హోర్ముజ్ జలసంధిలో మళ్లీ చమురు నౌకల సందడి పెరుగుతుందని, దీనికి అమెరికా సహకరిస్తుందన్నారు. చాలా పాజిటివ్ యాక్షన్ ఉండబోతుందన్నారు.

# చౌటుప్పల్ లో విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె

**చౌటుప్పల్, ఏప్రిల్ 8, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఆర్టిజన్ కార్మికులు పలుమార్లు ధర్నాలు, విన్నపాలు చేసినప్పటికీ యాజమాన్యం ఎలాంటి సానుకూల స్పందన చూపకుండా నిర్లక్ష్యంగా, మొండి వైఖరితో వ్యవహరించడంతో చౌటుప్పల్ డివిజన్‌లో జాక్ చైర్మన్ ఎస్ . విజయ్, కన్వీనర్ ఈ. పవన్ కుమార్ నాయకత్వంలో ఆర్టిజన్ కార్మికులు బుధవారం భారీ సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటుతూ సమ్మెకు దిగారు. ఆర్టిజన్లందరికీ వెంటనే రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ఆర్టిజన్‌లుగా గుర్తించని 136 మంది సొసైటీ ఉద్యోగులను తక్షణమే ఆర్టిజన్‌లుగా గుర్తించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్న ప్రైవేట్ బిల్ కలెక్టర్లు, పి సి ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎస్ పి ఎం ల్లో పనిచేస్తున్న కార్మికులను ఆలస్యం లేకుండా ఆర్టిజన్‌లుగా గుర్తించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా కార్మికులు తమకు న్యాయపరంగా రావలసిన హక్కుల కోసం ఎలాంటి రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ...ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే రెగ్యులర్ ఉద్యోగులు కూడా పోరాటంలో భాగమై ఈ సమ్మెను మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేస్తామని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్‌కు చెందిన ఆర్టిజన్ కార్మికులు వెంకటేశ్వర, మహేష్, వెంకన్న, శ్రీనివాసు, లక్ష్మయ్య, అర్షద్ బేగ్ , అస్లాం అంజయ్య, ధనుంజయ్, దేవేందర్, శ్రీనివాస్ , రమేష్ ,మహేష్ విజయ్, కృష్ణవేణి, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలుష్య కాసారంగా బంజారా లేక్

### ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి పరిశీలన

### చెరువు రక్షణకు చర్యలు తీసుకుంటామన్న రంగనాథ్

హైదరాబాద్,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): బంజారాహిల్స్‌లో ఉన్న బంజారా లేక్ ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాజ్ బంజారా ముందున్న చెరువు తీవ్ర కాలుష్యంతో దుర్గంధభరితంగా మారిందంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్ రంగనాథ్ బుధవారం ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బంజారా లేక్ ను పరిశీలించారు. చెరువులోకి మురుగు నీరు, ఎ÷-లాస్టిక్ వ్యర్థాలు చేరుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు రంగనాథ్. ఒకప్పుడు మంచినీటి సరస్సుగా బంజారా లేక్ ఇప్పుడు అత్యంత కలుషిత జలవనరుగా మారిందని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో రహదారి నిర్మాణం, చెరువు ఉనికికే ముప్పు తెచ్చిందని అన్నారు. కట్టమైసమ్మ ఆలయానికి వెళ్లే మార్గం ఆక్రమణపై భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని.. ప్రభుత్వ భూమిని కాపాడుతూ చెరువు పునరుద్ధరణకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తామన్నారు కమిషనర్ రంగనాథ్. నివాసాలను ప్రభావితం చేయకుండా చెరువు రక్షణ చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. నాలాలు మూసివేసే నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రంగనాథ్. అనంతరం శంషాబాద్ లోని మామిడిపల్లిలో నాలుగైదు చెరువులు మాయమయ్యాయన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు రంగనాథ్. ఒంగోని కుంట, కనకయ్య కుంట, మల్రివాణి కుంట, ఎర్రకుంట ఆక్రమణలపై సీరియస్ అయ్యారు రంగనాథ్. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల నుంచి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. వరద కాలువలు ఆక్రమణలతో మూసివేతకు గురై వర్షాకాలంలో నీటిమునిగే ప్రమాదం ఉందని..ఆక్రమణదారులతో సమావేశమయ్యి స్వచ్ఛందంగా తొలగించకపోతే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595





# సర్వేపల్లి గ్రామంలో నీటి కొరత

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం సర్వేపల్లి గ్రామం ఎన్నికలలో గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని తెలిపారు.అదే గ్రామ సర్పంచ్ ఎస్సీ కాలనీలో నీరు రావడంలేదని అడిగితే నేను కారోబార్కు చెబుతానని చెప్తారు. తప్ప పరిష్కారం దిశగా పనులు జరగడం లేదు, ఇదే విషయంపై గ్రామపంచాయతీ కారోబార్ను అడగగా ఉదయం 12 గంటలకు పంపిస్తాను, గ్రామపంచాయతీ ట్యాంకర్ను పంపిస్తానని చెప్పారు.చెప్పినంతవరకే తప్ప గ్రామపంచాయతీ సిబ్బందిగానీ పంచాయతీ కార్యదర్శిగాని వచ్చి చూసింది లేదు,నీళ్లు మాత్రం వస్తాయని చెప్తున్నారు.కానీ రావడం లేదు,ఇలాంటి విషయాలను పట్టించుకోకుండా ఉంటే ఆదర్శ గ్రామంగా ఎలా అభివృద్ధి పథంలో ముందుంటుందని కొందరు ప్రజలు అడుగుతున్నారు. కావున అధికారులు స్పందించి గ్రామ అభివృద్ధి పనులు అన్ని విషయాలు తెలుసుకోవాలని తెలియజేస్తున్నామని తెలిపారు.

## తిరుమలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం తిరుమలాపూర్ (గ్రాఐ) గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ?గ్రామ సర్పంచ్ కాశ అంజలి అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోవడంతో, ఆమె స్థానంలో ఆమె భర్త కాశ గంగాధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణీ స్త్రీలకు, పసి పిల్లలకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం ప్రాముఖ్యతను, ఆరోగ్య పరిరక్షణ గురించి వారికి వివరించి అవగాహన కల్పించారు.?గ్రామంలోని చిన్నారుల సంక్షేమం, ఆరోగ్యం పట్ల గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని గంగాధర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే, బాలింతలకు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా సిబ్బంది అందిస్తున్న సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రమ్, ఉప సర్పంచ్ మస్కం ఆంజనేయులు, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు లాల్ బీ, హరిత, ఆశా కార్యకర్తలు మంగ, ఉమా, అంగన్‌వాడీ ఆయా రాజమ్మ, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి..

### కల్వకుర్తి 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని పాత మున్సిపాలిటీ కార్యాలయంలో ఉన్న బస్తీ దవాఖానాలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని కౌన్సిలర్ నాజియ మక్బూల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య శిబిరంలో బీపీ, షుగర్, జ్వరం వంటి సామాన్య రోగాలకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధి 18వ వార్డులోని ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

# కన్నవారి ఆశల కాపలాలో... కరిగిపోతున్న కలల వెన్నెల!

**ప్రతి ఇంటా ఒక నిశ్శబ్ద యుద్ధం జరుగుతోంది. ఆ యుద్ధం సరిహద్దుల మీద కాదు, ఇంటి నట్టింట సోఫా సెట్లలో కూర్చుని కాఫీ తాగుతూ సాగే సంభాషణల మధ్య! అటు తల్లిదండ్రుల సురక్షిత భవిష్యత్తు ఆకాంక్షలు, ఇటు పిల్లల మనసు మెచ్చిన కలలు. ఈ రెండింటి మధ్య సాగే ఈ ఘర్షణలో గెలుపెవరిది? ఓటమి ఎవరిది? అన్నది పక్కన పెడితే, ఈ క్రమంలో ఎందరో చిగురుటాకుల లాంటి ప్రతిభావంతులు తమ అస్తిత్వాన్ని కోల్పోతున్నారన్నది అక్షర సత్యం.**

నేను పడ్డ కష్టాలు మీరు పడకూడదు.నేను చూడని ఆ గొప్ప హోదాను మీరు చూడాలి.ఈ ఒక్క మాట వెనుక ఎంతటి ప్రేమ ఉందో, అంతకంటే రెట్టింపు భారం పిల్లల భుజాల మీద పడుతోంది. అమ్మానాన్నల ఆశల భారాన్ని మోస్తూ, తమలోని సృజనాత్మకతను సజీవ దహనం చేసుకుంటున్న నేటి యువత ఆవేదనను అక్షరీకరించే ప్రయత్నమే ఈ కథనం.

హైదరాబాద్‌లోని ఒక పేరున్న ఇంజనీరింగ్ కాలేజీ. క్యాంపస్ అంతా సందడిగా ఉన్నా, వివేక్ ముఖంలో మాత్రం ఒక రకమైన నిరాసక్తత కనిపిస్తుంది. అతను మూడో సంవత్సరం చదువుతున్నాడు. కానీ, తన పుస్తకాల్లో ఫార్ములాల కంటే ఎక్కువగా పెన్సిల్ స్కెచ్‌లే కనిపిస్తాయి. తన అసలైన ప్రాణం చిత్రకళ .కానీ, అతని తండ్రి ఒక నిబద్ధత కలిగిన మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగి ఆర్ట్స్‌లో భవిష్యత్తు ఏముంది బాబూ? ఈ నాలుగు ఏళ్లు కష్టపడి ఇంజనీరింగ్ పూర్తి చేస్తే లైఫ్ సెటిల్ అయిపోతుంది అని నచ్చజెప్పారు. అది నచ్చజెప్పడమో, ఆజ్ఞాపించడమో తెలియని అమాయకత్వంలో వివేక్ తల ఊపాడు. ఇప్పుడు వివేక్ ప్రతి సెమిస్టర్ పరీక్షనూ ఏదో అప్పు తీర్చే వాడిలా రాస్తున్నాడు. అతనికి చదువు మీద శ్రద్ధ లేదు, కేవలం తండ్రి పెట్టిన పెట్టుబడికి డిగ్రీ అనే వడ్డీని తిరిగి ఇచ్చేయాలనే నిర్బంధం మాత్రమే ఉంది. ఇది కేవలం వివేక్ కథ కాదు, తెలుగు రాష్ట్రాల్లో గల్లీ గల్లీలో వినిపించే లక్షలాది మంది విద్యార్థుల మూగ రోదన.

తెలుగు సమాజంలో కెరీర్ అంటే కేవలం రెండు పట్టాలే కనిపిస్తాయి.ఒకటి స్టెతస్కోప్, రెండు ఐడీ కార్డు. ఇంజనీర్ లేదా డాక్టర్ ఈ రెండు గీతల మధ్యే ప్రపంచం ఉందనే భ్రమలో చాలా మంది తల్లిదండ్రులు ఉన్నారు. ఒక పిల్లవాడు రాష్ట్ర స్థాయి సంగీత పోటీల్లో బంగారు పతకం సాధిస్తే, అభినందించే లోపే సరే అది పక్కన పెట్టు, మరి మాథ్స్ లో ఎన్ని మార్కులు వచ్చాయి? అనే ప్రశ్న ఎదురవుతుంది. ఇక్కడ ప్రతిభ అనేది ఒక హాబీ గా మాత్రమే మిగిలిపోవాలి తప్ప, వృత్తి గా మారకూడదనే అలిఖిత నియమం ఒకటి రాజ్యమేలుతోంది.పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలనే తల్లిదండ్రుల తపన అభినందనీయమే. కానీ ఆ తపన ఒక్కోసారి పిల్లల స్వీయ గొంతును నులిమేసే నిశ్శబ్ద ఆయుధంగా మారుతోందా?

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (NCRB) నివేదికలు చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. భారతదేశంలో విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం పరీక్షల ఒత్తిడి మరియు కెరీర్ పట్ల నెలకొన్న ఆందోళనలే. తెలుగు రాష్ట్రాల్లోని పరిస్థితి మరీ ఆందోళనకరంగా ఉంది. సర్వేల ప్రకారం, పది మంది విద్యార్థులలో కనీసం ఏడుగురు తమ కెరీర్ ఎంపికలో తల్లిదండ్రుల ఒత్తిడిని తీవ్రంగా అనుభవిస్తున్నారు.పురుగుమందుల వ్యాపారం చేసే ఒక తండ్రి, తన కొడుకు అద్భుతంగా డాన్స్ చేస్తుంటే అది మగపిల్లలు చేసే పని కాదు, సాఫ్ట్‌వేర్ వైపు వెళ్ళు అని దారి మళ్ళించాడు. ఆ అబ్బాయి ఇప్పుడు లక్షల్లో జీతం తీసుకుంటున్నాడు. కానీ, ప్రతి సోమవారం ఉదయం ఆఫీసుకి వెళ్ళాలంటే అతనికి ఒక నరకంలా ఉంటుంది. జీతం అకౌంట్‌లో పడుతోంది కానీ, జీవితం అతనికి నచ్చిన రంగుల్లో లేదు. జీవితం ఒక సరళరేఖలా సాగిపోతోంది, కానీ



ఆనందం మాత్రం ఆ రేఖకు ఆమడ దూరంలో ఉంది.

అయితే, ఇక్కడ నాణేనికి రెండో వైపు కూడా ఉంది. తల్లిదండ్రులందరినీ మనం దోషులుగా చూడలేం. వారు చూసిన పేదరికం, వారు అనుభవించిన కొరతలు, వారికి అందని అవకాశాలు.ఇవన్నీ వారిని భయపెడుతుంటాయి. మా పిల్లలు కూడా మా అంత కష్టపడాలా? అనే ఆందోళన నుండే ఆ ఒత్తిడి పుడుతుంది.గ్రామాల్లో ఉండి, కష్టపడి చదివి, తల్లిదండ్రుల మాట విని ఇంజనీర్లుగా స్థిరపడి.. తమ కుటుంబాలను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకొచ్చిన వారు ఎందరో ఉన్నారు. కొందరికి తల్లిదండ్రుల నిర్ణయాలే దిక్సూచి అయ్యాయి. కాబట్టి, సమస్య నిర్ణయం తీసుకోవడంలో లేదు, ఆ నిర్ణయం తీసుకునే విధానం లో ఉంది. అది స్వేచ్ఛాయుతమైన సంభాషణ ద్వారా జరిగిందా లేక బలవంతంగా రుద్దబడిందా అన్నదే ముఖ్యం.

మనం ఇంకా 1990ల నాటి ఆలోచనల్లో ఉండిపోయామేమో అనిపిస్తుంది. నేటి తరం పిల్లలు డిజిటల్ యుగంలో పుట్టారు. వారికి యూట్యూబ్ ఒక ఆదాయ వనరుగా, గ్రాఫిక్ డిజైనింగ్ ఒక గ్లోబల్ మార్కెట్‌గా, పాడ్‌కాస్టింగ్ ఒక కళగా కనిపిస్తున్నాయి.గ్రాఫిక్ డిజైనింగ్ ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న రంగం.కంటెంట్ క్రియేషన్ సృజనాత్మకత ఉంటే లక్షల్లో సంపాదించే అవకాశం.డేటా సైన్స్ ఁ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేవలం కోడింగ్ మాత్రమే కాదు, కొత్త తరహా ఆలోచనలకు వేదిక.ఇందులో నా పిల్లాడు టాప్ కి వెళ్ళగలడా? అని ఆలోచించే కంటే, ఇది సేఫ్ గా ఉంటుందా? అని భయపడే ధోరణిని మనం వీడాలి. భయం ఉన్న చోట ప్రతిభ వికసించదు. మనస్తత్వవేత్తల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి తను తీసుకున్న నిర్ణయం వల్ల విఫలమైతే, ఆ తప్పును సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. కానీ, తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయం వల్ల విఫలమైతే, ఆ వ్యక్తిలో తీవ్రమైన ద్విముఖ అపరాధభావన (ఌశీబఎశ్రీవ +బఱశ్రీ) ఏర్పడుతుంది. నేను కోరుకున్న జీవితాన్ని గడపలేకపోయాను, కనీసం మీరు చెప్పిన దానిలోనైనా రాణించలేకపోయాను అనే కుంగుబాటు వారిని మానసికంగా కృంగదీస్తుంది.దీనికి పరిష్కారం ఏ రాకెట్ సైన్సో కాదు కేవలం సంభాషణ (ఌఱఖశ్రీశీస్త్రబవ). వినడం నేర్చుకోండి , పిల్లలు ఏం కావాలనుకుంటున్నారో ముందు వారిని చెప్పనివ్వండి.అవగాహన పెంచుకోండి ,కేవలం డాక్టర్, ఇంజనీర్ మాత్రమే కాకుండా సమాజంలో ఉన్న వేల రకాల వృత్తుల గురించి తల్లిదండ్రులు తెలుసుకోవాలి.పాఠశాలల పాత్ర ,కేవలం ర్యాంకుల కోసమే కాకుండా, విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించే కెరీర్ కౌన్సెలింగ్ సెషన్స్ నిర్వహించాలి.ప్రభుత్వ బాధ్యత,మార్కుల వేట నుంచి మనిషిని తయారు చేసే విద్యా వ్యవస్థ వైపు అడుగులు వేయాలి. నువ్వు డాక్టర్ అవ్వాలి అని ఆజ్ఞాపించే కంఠం కంటే, నీకు ఏది ఇష్టం? అందులో ఎలా ఎదగాలనుకుంటున్నావు? అని అడిగే ప్రేమపూర్వక గొంతు పిల్లల జీవితాన్ని అద్భుతం గా మారుస్తుంది. తల్లిదండ్రుల నిర్ణయాలు పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయా? అంటే దానికి అవును లేదా కాదు అని తేల్చి చెప్పలేం. అది మనం ఆ నిర్ణయాన్ని ఎలా అమలు చేస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.తల్లిదండ్రుల అనుభవం అనేది పిల్లల దారిని వెలిగించే ఒక దీపం లా ఉండాలి తప్ప, వారి దారిని అడ్డుకునే గోడ లా మారకూడదు. మార్గదర్శకత్వం అవసరమే కానీ, అది ఒక నిర్బంధంగా మారినప్పుడు ఆత్మీయత ఆవిరైపోతుంది. ఆంక్షలు లేని అభిమానం, భయం లేని విశ్వాసం ఉన్న చోట ఏ పిల్లవాడైనా అద్భుతాలు సృష్టిస్తాడు. తల్లిదండ్రులు నిర్ణయకర్తలుగా కాకుండా, మార్గదర్శకులుగా మారిన రోజున.. ప్రతి ఇంట్లోనూ వసంతం వెల్లివిరుస్తుంది. మన పిల్లల కలలను మనం గౌరవిద్దాం.వారి రెక్కలకు ఆకాశమంత అవకాశాన్ని ఇద్దాం!


**డా .సూర్యదేవర రామకృష్ణ ,**

**9490754169**


# తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి ఉంది

### పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది

### అల్లాపూర్‌లో బండి రమేష్ పాదయాత్ర....బస్తీ సమస్యలపై స్పందన....చెరువుల పరిరక్షణకు కఠిన చర్యలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనకు కట్టుబడి ఉందని, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోం దని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్ గాంధీ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిపై స్పందించారు.

**చెరువుల కబ్జాలపై ఆగ్రహం**

పాదయాత్రలో భాగంగా మైసమ్మ చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలించిన బండి రమేష్, చెరువు పూడ్చివేత, కబ్జాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువును పూడ్చివేసిన వారిపైనే తిరిగి మట్టిని తరలించేలా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. గత పాలకుల నిర్లక్ష్యంతో అనేక చెరువులు కనుమరుగయ్యాయని, ఇప్పుడు వాటి పునరుద్ధరణ కోసం హైడ్రా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. దోమల సమస్యకు పరిష్కారం మైసమ్మ చెరువులో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి, దోమల సమస్యను తగ్గించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలపై త్వరితగతిన చర్యలు, బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గుర్తించిన



ఆయన, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అభివృద్ధికి నిధుల కొరత లేదని, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతాయని, నిధుల విషయంలో ఎలాంటి లోటు లేదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి, బర్కత్ అలీ, జమీర్, మస్తాన్ రెడ్డి, వాజిద్ పాషా, సఫీ, మున్నూర్, దినేష్, సుధా, గంధము రాజు, లక్ష్మణ్, ఇమ్రాన్, సోను, మొయినుద్దీన్, సుంకన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. బస్తీ సమస్యలపై నేరుగా స్పందిస్తూ, చెరువుల పరిరక్షణకు కఠిన నిర్ణయాలు తీసుకుంటామని బండి రమేష్ హామీ ఇవ్వడం స్థానికుల్లో ఆశలు రేకెత్తించింది.





# గ్రామంలో నీటి కొరత లేకుండా చూస్తా: సర్పంచ్ రమాదేవి నరసింహ గౌడ్

### లక్ష్మీదేవిగూడెంలో నీటి కొరత లేకుండా చర్యలు

### గ్రామ పంచాయతీ నిధులతో బోరు

### ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ఏప్రిల్ 08 :** మునుగోడు గ్రామ పంచాయతీ లక్ష్మీదేవిగూడెం గ్రామంలో నీటి కొరత ఉన్నదని తెలుసుకున్న సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు నీటి దాహార్తిని తీర్చడానికి గ్రామ పంచాయతీ నిధులతో బుదవారం రోజు బోరు వేయించారు..ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నీటి కొరత లేకుండా చూస్తామన్నారు .నీటి కొరత తీర్చేందుకు బోర్ వేపియడంపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ,వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కైసర్ నగర్ డబల్ బెడ్ రూమ్ లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

### కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** కైసర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లవేళలా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల గాజులరామారం డివిజన్ కైసర్ నగర్ పరిధిలోగల రెండు పడకల సముదాయంలో నెలకొన్న స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు సందుల వేణు మూడు సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే కి తెలిపారు. ఈ సమస్యలలో ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే టెర్రస్ పైన నుండి దాదాపు ఆరో ఫ్లోర్ వరకు నీరు కారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనితెలిపారు. ఎస్ టి పి ప్లాంట్లకు నెలకు దాదాపు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, ఈ భారం మొత్తం స్థానిక ప్రజల మీద పడుతుందని ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు. 7 బ్లాక్ లలో కలిపి మంజీరా వాటర్ కు సంబంధించి సపరేటు సంపు ఏర్పాటు చేయాలని కోరారు. వేసవికాలంలో ప్రజలకు నీరు అందడం లేదని, అదనంగా బోర్లను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సంబంధిత అధికారులతో మాట్లాడి మీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. వేసవికాలం ని దృష్టిలో పెట్టుకొని మొదట బోర్లు ఏపించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి సంబంధించిన స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తులను ఊరికే వదిలిపెట్టబోనని, కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొని ఆ స్థలాన్ని మీకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ సముదాయంలో అంగన్వాడి బడి, మహిళా భవన్, సీనియర్ సిటిజన్స్ భవన్, బస్తీ దవఖాన ఒక్కొక్కటిగా దశలవరిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. డబల్ బెడ్ రూమ్ సముదాయం చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ వైస్ ప్రెసిడెంట్ వి దుర్గా, బ్రహ్మానాయుడు, జనరల్ సెక్రటరీ వి మంజుల, మోహన్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ షఫి, క్యాషియర్ ఖాజాబీ, ఖయ్యూం, చీఫ్ అడ్వైజర్ షేక్ ఫర్జానా, షేక్ సాజిద్ చావుష్, అస్తమా సుల్తానా, ఎండి రెహమాన్, డబుల్ బెడ్ రూమ్ సముదాయం కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఎస్పీసభకు సన్నాహాలు... గోడపత్రాల ఆవిష్కరణ

**మంచిర్యాల ఏప్రిల్ 8 (క్రైమ్ మిర్రర్) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న హనుమకొండ కేడీసీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహుజన్ సమాజ్ పార్టీ భారీ బహిరంగ సభకు సంబంధించి గోడపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జోన్ ఇన్‌చార్జి వరికిల్ల మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాదాసి రవీందర్, దాగం శ్రీనివాస్, గోమాస బ్రహ్మానందం, దుర్గం గంగారాం, నర్ల గోపాల్ యాదవ్, ఆర్నకొండ చంద్రయ్య, కుమ్మరి కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట మండలంలో ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమం

**గండిపేట(క్రైం మిర్రర్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై పోరాడుతుందని సిపిఐ గండిపేట మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ అన్నారు. ఆయన అధ్యక్షతన గండిపేట మండల కేంద్రంలోని కోకాపేట్ గ్రామాల్లో పోరాటాల పార్టీ సిపిఐకి చేయూతను ఇవ్వండి అంటూ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 1వ తేదీ నుంచి పదవ తేదీ వరకు రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఇంటింటికి సిపిఐ కార్యక్రమం నిర్వించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గండిపేట మండల కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు ఎం.శంకరయ్య, బాబురావు, గౌస్‌భాయ్, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, బాలరాజ్, రమేష్, శ్రీను, ఏఐటీయూసీ నాయకులు.






## సుచిత్రాలో నూతన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

### ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సుచిత్రలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఈ క్యాంటీన్‌ను ప్రారంభించామని తెలిపారు. ఈ క్యాంటీన్‌ను మంతన్న గారి చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొంటూ, మహిళా సాధికారత దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని, మహిళా స్వయం ఉపాధికి తోడ్పాటు అందించడం, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యంగా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయబడింది తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దామిని శ్రవణ్ ముదిరాజ్, బేకు శ్రీనివాస్, లక్ష్మీ చౌదరి, మైసీగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, రంగయ్య, బాలప్ప, సుజాత యాదవ్, నాగ, రేవతి, మాధురి, కూన చింటూ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.




## రెండు లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడిన శంషాబాద్ ఆర్‌జీఐఏ ఔట్ పోస్టు పోలీస్‌స్టేషన్ సీఐ, ఎస్సై

**గండిపేట(క్రైం మిర్రర్):** రెండు లక్షల లంచం డిమాండ్ చేసి శంషాబాద్ ఆర్‌జీఐఏ ఔట్ పోస్టు పోలీస్‌స్టేషన్ సీఐతో పాటు ఎస్సైలను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా డీసీపీ ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ ఆర్‌జీఐఏ ఔట్ పోస్టు పోలీస్‌స్టేషన్ సీఐగా కనకయ్య, ఎస్సైగా సిద్ధేశ్వర్‌లు ఉన్నారన్నారు. గతంలో బాధితుడు ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ తయారీ కేసులో జైలుకు వెళ్లి వచ్చాడన్నారు. అతడి నుంచి సీఐ, ఎస్సైలు 15 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని ఇవ్వకపోతే కుటుంబ సభ్యులను కూడా అరెస్టు చేస్తామని బెదిరించారన్నారు. బాధితుడు 15 లక్షలు ఇవ్వలేనని తగ్గించాలని కోరాడు. దీంతో ఐదు లక్షలకు ఇవ్వాలని సూచించారు. బాధితుడి వద్ద అంత కూడా కాకపోవడంతో రెండు లక్షలు ఇస్తానని ఒప్పించాడు. ఈ మేరకు బుధవారం రెండు లక్షలు తీసుకురావాలని శంషాబాద్ ఆర్‌జీఐఏ ఔట్ పోస్టు పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. బాధితుడి వద్ద నుంచి రెండు లక్షలు తీసుకుంటుండగా సీఐ కనకయ్య, ఎస్సై సిద్ధేశ్వర్‌లను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## బాలానగర్‌లో సేవామూర్తి శ్రీహరి జన్మదినాన్ని పురస్కరించుకుని మజ్జిగ పంపిణీ

**బాలానగర్, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని స్థానిక దుర్గ మాత ప్రాంగణంలో బుధవారం శ్రీహరి తల్లిదండ్రుల సమక్షంలో మానవతా విలువలకు ప్రతీకగా నిలిచే ఓ సేవా కార్యక్రమం హృద్యంగా జరిగింది. ఓం శ్రీ సాయిరాం జ్యూస్ సెంటర్ ఆధ్వర్యంలో బాలానగర్ దుర్గమ్మ గుడి సమీపంలో జ్యూస్ సెంటర్ యజమాని కుమారుడు శ్రీహరి తన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకుంటూ పాదచారులు, వాహనదారులకు చల్లటి మజ్జిగ పంపిణీ చేశారు. ప్రస్తుతం వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపశమనం కలిగించింది. దుర్గమ్మ గుడి వద్దకు వచ్చిన భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగను స్వీకరించి శ్రీహరిని ఆశీర్వదించారు. చిన్న వయసులోనే ఇలాంటి సేవా భావాన్ని అలవరచుకున్న శ్రీహరిని స్థానికులు ప్రశంసిస్తూ అతని తల్లిదండ్రులను కూడా అభినందించారు. "పిల్లలలో సేవా గుణం పెంపొందించడం ఎంతో అవసరమని శ్రీహరి వంటి బాలలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారు" అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా జన్మదిన వేడుకలను వినోదానికి పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జరుపుకోవాలని మంచి సందేశం వెళ్లింది. శ్రీహరి చేపట్టిన ఈ చిన్న ప్రయత్నం, పెద్ద స్ఫూర్తిగా మారాలని స్థానికులు ఆకాంక్షించారు.





## మతిస్థిమితం లేని వ్యక్తిని ఆశ్రమంలో చేర్చిన పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్::** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో గత రెండు మూడు సంవత్సరాలుగా ఊరులో గ్రామపంచాయతీ వద్ద అనాధగా తిరుగుతున్న రాములు అనే వృద్ధుని అమ్మానాన్న ఆశ్రమానికి తరలించిన కాటం వెంకటేశం ఉప సర్పంచ్ సైదులు పొట్లపల్లి నరసింహ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చి ప్రాసెస్ ప్రకారం ఆశ్రమంలో చేర్చారు పలువురు కాటం వెంకటేశం సేవా భావాన్ని చూసి అభినందించారు


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 9-4-2026

# ఘరానా దొంగను పట్టుకున్న చౌటుప్పల్ పోలీసులు

## వివరాలు వెల్లడించిన డిఎస్పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి .. సిఐ జి.మన్మధకుమార్








**చౌటుప్పల్,ఏప్రిల్ 08,క్రైమ్ మిర్రర్:** వివిధ ప్రాంతాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా దొంగను చౌటుప్పల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గత ఫిబ్రవరి నెల 22 వ తేదీన లింగంపల్లి నరసింహా ఇంట్లో జరిగిన దొంగతనం కేసును త్వరితగతిన చౌటుప్పల్ పోలీసులు చేదించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డిసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఫిబ్రవరి 21వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రం, కాటమయ్య కాలనీకి చెందిన లింగంపల్లి నరసింహ(45) తన భార్య లక్ష్మీ తో కలిసి సుమారు ఉదయం 10 గంటల సమయంలో తన ఇంటికి తాళం వేసి హయత్ నగర్ లోని చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న తన కూతురు శ్రీతికను చూడడానికి వెళ్లారు. ఇదే రోజు రాత్రి సుమారు 10:55 గంటల సమయం మధ్యలో తిరిగి చౌటుప్పల్ లోని తన ఇంటికి వచ్చి చూసేసరికి , తన ఇంటికి వేసిన తాళం పగలగొట్టబడినట్లు గమనించారు. సదరు కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లి చూడగా, అల్మారలో ఉన్న బట్టలన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయని, అల్మారా కూడా తెరిచి ఉన్నట్లు గమనించారు. వారు అల్మరను పరిశీలించగా అందులో ఉంచిన 14,20,000 నగదు కనిపించలేదని, అట్టి నగదును ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించినారని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు డి.ఎస్.పి పి మధుసూదన్ రెడ్డి తెలిపారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అడిషనల్ ఎస్పీ సిహెచ్ లక్ష్మీనారాయణ ఆదేశాల ప్రకారం, చౌటుప్పల్ డిఎస్పీ పి మధుసూదన్ రెడ్డి సూచనల ప్రకారం సిఐజి మన్మధ కుమార్, ఇన్స్పెక్టర్ డి ప్రవీణ్ బాబు, ఎస్సైలు కనకటి యాదగిరి, వనం సైదులు,బి కుమారస్వామి, నర్సిరెడ్డి, ఎం సందీప్, ఎం భరద్వాజ్, ఉడుగు సైదులు, సి సి ఎస్ పోలీస్ సిబ్బంది ఎస్ శ్రీనివాస్, బాలస్వామి, మహేష్, సీతారాం, అశోక్,శ్రీకాంత్,ఎం సైదులు,పి. సైదులు, జి గోపాల్, జి మహేష్, ఎస్ ఉదయ్, విజేందర్, ఎస్.కె మహమ్మద్,బి నవీన్, వెంకటేష్ లు వేగవంతంగా దర్యాప్తు ప్రారంభించి నిందితుడు మీఖిలి సామ్ రిచర్డ్ (43)ను ధర్మోజి గూడెం స్టేజి వద్ద గుర్తించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకురావడం జరిగిందని తెలిపారు. నిందితుడు గతంలో పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడినట్లు నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. ఇతను పలు కేసులలో నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 7 లక్షల రూపాయల నగదును, అతని బ్యాంకు ఖాతాలోని 2.28 లక్షల నిల్వ తోపాటు కారు, ఐఫోన్,ల్యాప్ టాప్, కెమెరా, వివిధ కంపెనీలకు చెందిన 4 రకాల ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. నిందితుడు నలంద నగర్, వేటపాలెం, గుంటూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి శుక్రవారం జుడిషియల్ రిమాండు గురించి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. అతి త్వరగా చాకచక్యంగా కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, అడిషనల్ ఎస్పీ సిహెచ్ లక్ష్మీనారాయణ, డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి లు అభినందించారు. పోలీస్ సిబ్బందికి డిఎస్పి పి.మధుసూదన్ రెడ్డి వారి చేతుల మీదుగా రివార్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ జి మన్మధ కుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు బిక్షటన

## కార్మిక శాఖ మంత్రి ఇలాకాలోనే రోడ్డున పడ్డ కార్మికులు

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 08 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియాలోని మార్కెట్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూతొలగించిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు వారి గోడును ప్రజలకు తెలియజేశారు.తిరిగి వీధిలోకి తీసుకోవాలని ఎస్సీ కేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటం మూడవ రోజుకు చేరుకుంది. పోరాటంలో భాగంగా మందమర్రి ఏరియాలోని మార్కెట్ ప్రాంతంలో బిక్షాటన చేస్తూ, ప్రజలకు తెలుపగా వారి నుంచి విశేష స్పందన రావడమే కాకుండా పోరాటానికి అండగా నిలబడుతామని బరోసా కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం దూలం శ్రీనివాస్ ఎస్ సి కె ఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రాంతంలోనే పెద్ద ఎత్తున 220 మంది కార్మికులను టెండర్ పేరుతో తొలగించి రోడ్డున పడేసి, రెండు నెలలు కావస్తున్నా కార్మిక శాఖ మంత్రి ఇప్పటి వరకు స్పందించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని తెలిపారు.అధికారులు సైతం వారి నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చాడానికే టెండర్ పేరుతో కాలయాపన చేస్తున్నారానారు. 12 సం"రాలుగా సింగరేణిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు తమ యవ్వనాన్ని, అనుభవాన్నే కాకుండా వాళ్ల విలువైన భూములను సైతం కొల్పోయిన వారి పట్ల అధికారులు ఇలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు గా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు సానుకూలంగా స్పందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, కార్మికులందరినీ ఎలాంటి షరతులు లేకుండా పాత పద్ధతిలోనే పూర్తిస్థాయిలో అందర్నీ తీసుకోవాలని కోరుకుంటున్నామనరు.లేదంటే ఈ కార్మికుల పోరాటానికి ప్రజల మద్దతును పూర్తిస్థాయిలో కూడగట్టి ఈ పోరాటాన్ని ప్రజా పోరాటంగా ముందుకు తీసుకు రావడానికి కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక భవనంలోకి ఈఎస్ఐ డిస్పెన్సరీని తరలించడాన్ని విరమించుకోవాలి

## సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ



**బాలానగర్, ఏప్రిల్ 08 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీకి ఈఎస్ఐ డిస్పెన్సరీని తరలించడాన్ని విరమించుకోవాలని బాలానగర్ రాజు కాలనీ వద్ద సీపీఐ మండల కార్యదర్శి జి. కృష్ణ బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ప్రజలకు ప్రతి కార్యక్రమానికి ఎంతో అవసరంతో ఉన్న రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ ను ఈఎస్ఐకి అప్పగిస్తున్నారని వార్తలు వస్తున్నాయని, కాబట్టి ఆ నిర్ణయాన్ని రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అక్కడ నివసించే పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన పెళ్లిళ్లు, ఫంక్షన్లు, చిన్న చిన్న కార్యక్రమాలకు గత 40 సంవత్సరాలు నుండి సేవలందిస్తున్న ఈ సామాజిక కమ్యూనిటీ ఈఎస్ఐ కు అప్పగించటం దురదృష్టకరమైన విషయమని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు రాష్ట్రప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు కాలనీ స్థానికులతో పాటు పార్టీ సభ్యులు కె. మనోచారి, గంగన్న, ఉమాదేవి, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండల తాసిల్దార్ వి రాంప్రసాద్ ను మండల సర్పంచులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గత కొద్దిరోజుల క్రితం ఖమ్మం రూరల్ మండలం నుండి బదిలీపై వచ్చిన తహసిల్దార్ రాంప్రసాద్ కు పుష్పగుచ్చం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి అవసరమైన సలహాలు, సూచనలు అందించి సహకరించాలని కోరారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో సర్పంచులు బొడ్డు రాంబాబు, బోయిన వేణు, రాయపూడి రామారావు, కుక్కల నరేష్, దుద్దేల పవన్ కుమార్, గరిడేపల్లి (సుజాత) రామారావు తదితరులు ఉన్నారు.

# నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో సురక్షిత మాతృత్వం అవగాహన సదస్సు

## ముఖ్యఅతిథులుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ స్వాతి, మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగి గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సురక్షిత మాతృత్వం అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షిత మాతృత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానకి వైద్య అధికారులు డాక్టర్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రవి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ స్వాతి, మాజీ కౌన్సిలర్ ఉషారాణి పాల్గొన్నారు. గర్భధారణను ప్రారంభంలోనే రిజిస్ట్రేషన్ చేసుకోవడం, నాలుగు తప్పనిసరి ఏఎన్సీ పరీక్షలు చేయాలన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యానికి పోషకాహారం ప్రాముఖ్యత, ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత ప్రసవాలు, ఉచిత 108/102 అంబులెన్స్ సేవలు, రక్త పరీక్షలు చేయాలన్నారు. ప్రసవానంతర సంరక్షణ కనీసం ఆరు వారాల విశ్రాంతి, ప్రత్యేక తల్లిపాల ప్రాముఖ్యత, కుటుంబ నియంత్రణపై సలహాలు, మాతృ, శిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా, ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఉచిత మాతృత్వ సేవలను అధికారులు వివరించారు. అవగాహన కరపత్రాలను పంపిణి చేసి గర్భిణీల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా, సురక్షిత మాతృత్వంపై ప్రభుత్వ నిబంద్ధతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ రాకేష్ పర్యవేక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ పద్మ, ఎంపి--హెచ్ఈవో సల్మాన్, ఎంపీహెచ్ఏ(ఎఫ్) తేజ, ఎంపీహెచ్ఏ(ఎఫ్) జయమ్మలతో పాటు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



# టిఎస్యూటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల ఎంఈవోకు వినతి

గండిపేట(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్యూటిఎఫ్) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాధికారి శంకర్రాతోడ్ను కలిసి మండలంలోని ఉపాధ్యాయుల వివిధ రకాల సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. సెన్సెస్--2027 విధులు వేసేటప్పుడు ఖచ్చితంగా సీనియర్టీని పరిగణిస్తూ సూపర్వైజర్ల నియామకం ఉండాలని, అదే విధంగా డ్యూటీ వర్కింగ్ ప్రదేశంలోనే వేస్తే ఉపాధ్యాయులకు గణన సులభంగా ఉంటుందని కోరారు. సెన్సెస్--2027 విధులులో అనారోగ్య సమస్యలతో ఉన్న వారికి, వివిధ సమస్యలు ఉన్న మహిళా టీచర్లను సెన్సెస్ విధులు నుంచి మినహాయించాలని కోరారు. దీనికి ఎంఈవో సానుకూలంగా స్పందించ తప్పకుండా అన్నింటిని ప్రత్యేక చోరవతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి.యాదగిరి, ఉపాధ్యక్షులు సాధత్ ఆలీ, ప్రధాన కార్యదర్శి ఏ.మహేశ్వర్, సీనియర్ నాయకులు సీత్యానాయక్, ఎఫ్డబ్ల్యూ?యఎఫ్ కన్వీనర్ ప్రభాకర్, అకడామిక్ కన్వీనర్ ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆతక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# చిరు వ్యాపారులకు సంత సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హామీ

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు, వాహనాదారులకు ఇబ్బందులు కలకుండా చిరు వ్యాపారాలు వ్యాపారాలు చేసుకునేలా ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో చర్చిస్తానని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ హామీ ఇచ్చారు. నార్సింగి సర్కిల్ పుపాపలగూడ, వివిధ గ్రామాలలో మెయిన్ రోడ్డుపై, వీధి చివర్లో రద్దీగా ఉండే ప్రాంతాలు, రోడ్లపై ఇరుగ్గా ఉండే ప్రాంతాలలో నిర్వహించే సంతను మున్సిపల్ అధికారులు, పోలీసులు, ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుండడంతో కొద్ది రోజుల క్రితం ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులకు లేఖ రాయడంతో సంతను నిర్వహించకుండా చర్యలు తీసుకున్నారన్నారు. దీంతో చిరు వ్యాపారులంతా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్‌లను కలిసి బాధితులు తమ బాధను చెప్పుకున్నారు. తమకు ఎలాంటి ఉద్యోగాలు లేవని, మా జీవనోపాధి దెబ్బతింటుందని, ఆర్థిక ఇబ్బందులతో రోడ్డుపై పడతామని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని, చిరు వ్యాపారులుంతా కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ని మాజీ కౌన్సిలర్ ఉషారాణితో కలిసి తమ బాధను చెప్పుకోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి చిరు వ్యాపారస్తుల జీవితాలు రోల పాలు కాకుండా



చూడాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి తెలపడంతో. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విషయంపై స్పందిస్తూ కమిషనర్‌తో మాట్లాడుతూ. కమిషనర్ ఈ విషయమై స్పందిస్తూ వీధుల చివర ర ద్దీగా ఉండే ప్రాంతాల నడిరోడ్డుపై విక్రయిస్తుండడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతండని చిరు వ్యాపారులు రోడ్డుపై దుకాణాలు పెట్టడంతో అనేక ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని, అనధికార రోడ్డు ప్రాంతాలు రోడ్డుకు రెండు వైపులా పార్కింగ్ స్థలం వదలాలని చెత్తను మొత్తం ట్రాక్టర్లో వేయ్యాలని అనేకసార్లు చెప్పడం జరిగిందని రోడ్లపై కూరగాయల స్టాండ్లు ఉండడంతో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని మురిగిపోయిన కూరగాయల చెత్తను మొత్తం అక్కడే పడేసి వెళ్తున్నారని దాని వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని ఎంత చెప్పినా చిరువ్యాపారులు వినడం లేదని కమిషనర్ ఎమ్మెల్యేతో చెప్పడం జరిగింది. అయినా వారి వ్యాపారానికి నష్టం కలగకుండా త్వరలోనే చిరువ్యాపారులకు సమస్యలు పరిష్కరించి ఐడీ కార్డులు ఇస్తామని కమిషనర్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ భరోసా ఇచ్చారు. తాత్కలిక దుకాణాలకు అనుమతి ఇప్పిస్తానని, శాశ్వత పరిష్కారం చూపిస్తానని, బాధితులకు అండగా ఉంటానని, ఎన్నో సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్న వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొకుండా అదే స్థలంలో తాత్కలిక దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి కమిషనర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని అదే విధంగా ట్రాఫిక్‌అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దుకాణాలను నడుపుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచిస్తామని ఎమ్మెల్యే బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులు, మాజీ కౌన్సిలర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు....

# నార్సింగిలో ప్రారంభమైన నేటివ్ సౌత్--కిచెన్ అండ్ బ్రూ హౌస్

**గండిపేట(క్రైం మిర్రర్):** సాంప్రదాయ దక్షిణ భారత వంటకాలకు పూర్తిగా అంకితమైన, ఉత్సాహభరితమైన కొత్త భోజనాశాల అయిన నేటివ్ సౌత్ కిచెన్ అండ్ బ్రూహౌస్ నగర వాసుల కోసం నార్సింగిలో ప్రారంభించారు. ఈ రెస్టారెంట్ నగరం, సమీపంలోని ఐటీ హబ్‌లో ఆహార ప్రియులకు, ఔత్సాహికులకు ఒక ప్రధాన భోజన కేంద్రంగా మారనుందన్నారు. నేటివ్ సౌత్ కిచెన్ అండ్ బ్రూ హౌస్, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళంలకు చెందిన సాంప్రదాయ వంటకాలను, తాజా, స్థానికంగా లభించే పదార్థాలతో తయారు చేసి అందించనుంది. మెనూలో ప్రాంతీయ వైవిధ్యాలతో కూడిన ప్రాంతీయ ప్రధాన వంటకాలతో పాటు ఆధునిక అభిరుచులకు అనుగుణంగా రూపొందించిన వినూత్నమైన శాకాహార, ఆరోగ్య సంబంధిత వంటకాలు కూడా ఉన్నాయి. నేటివ్ సౌత్ అండ్ బ్రూ హౌస్ కేవలం ఒక రెస్టారెంట్‌గా మాత్రమే కాకుండా కుటుంబాలు, స్నేహితులు, వృత్తి నిపుణులు ఒక చోట చేరి దక్షిణ భారత సంస్కృతిని, ఆహ్లాదకరమైన భోజనాన్ని అస్వాదించే ఒక సామాజిక వేధికగా నిలవాలని లక్ష్యగా పెట్టుకుందన్నారు. ఈ సందర్భంగా నేటివ్ సౌత్--కిచెన్ అండ్ బ్రూ హౌస్ యజమాని ప్రవణ్‌రావు గండ్ర మాట్లాడుతూ నేటివ్ సౌత్ ద్వారా, హైదరాబాదీ కుటుంబాలు, యువ నిపుణులు ఒక చోట చేరి, అసలైన రుచులను ఆస్వాదిస్తూ కుటుంబ సభ్యులు,




స్నేహితులతో సంతోషంగా సమయం గడిపేందుకు ఒక వేధికను సృష్టించాలని కోరుకుంటున్నామన్నారు. దక్షిణ భారత వంకాలకు గొప్ప వారసత్వం ఉంది. కానీ మేము దానిని సరికొత్తగా, ఆధునికంగా, అందరినీ కలుపుకోనిపోయే విధంగా అందించాలనుకున్నావ ఎన్నారు. సాంప్రదాయ వంకాటలను మేళవిస్తూ, ప్రతి అతిధి విభిన్నమైన రుచులను ఆస్వాదించేలా, సరికొత్త జ్ఞాపకాలను సృష్టించుకునేలా మేము ఒక వేధికను రూపొందిస్తున్నామన్నారు. నేటివ్ సౌత్ కిచెన్ అండ్ బ్రూ హౌస్ ఎగ్జిక్యూటివ్ చెఫ్ శివ షణ్ముగం మాట్లాడుతూ హైదరాబాద్‌కు దక్షిణ భారత ఆహారం పట్ల ఎల్లప్పుడూ అపారమైన ప్రేమ ఉందన్నారు. నేటివ్ సౌత్ కిచెన్ అండ్ బ్రూ హౌస్‌తో మా మూలాలను గౌరవిస్తూనే నూతన ఆవిష్కరనలను స్వీకరించే అత్యుత్తమ నాణ్యత గల భోజన అనుభవాన్ని అందించడం మాకు గర్వకారణమన్నారు. ఈ మెనూ కొత్తగా ఉండటంతో పాటుగా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, రుచికి ప్రాధాన్యతనిచ్చే దక్షిణ భహారత ఆహారం పట్ల బ్రాండ్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నామన్నారు. కుటుంబాలు, స్నేహితులు , ఆఫీస్ బృందాల కోసం ఒక ఆకర్షణీయమైన కేంద్రంగా రూపొందించబడిన నేటివ్ సౌత్, సాంప్రదాయ దక్షిణ భారత ఆత్మీయతను సొగసైన, ఆధునిక ఇంటీరియర్స్‌తో మిళితం చేస్తుంది. ఈ రెస్టారెంట్‌లో హోమ్ డెలివరీ, టేక్అవే, వీల్‌చైర్ సౌకర్యం, ప్రత్యక్ష క్రీడల ప్రదర్శన మరియు పిల్లలకు అనుకూలమైన వాతావరణం వంటి సౌకర్యాలు ఉన్నాయి. ఇవి సౌకర్యం, శైలి రెండింటినీ సమతుల్యం చేసే ప్రదేశంలో అతిథులు దక్షిణ భారతీయ ఆహారాన్ని ఆస్వాదించడానికి వీలు కల్పిస్తాయన్నారు. నేటివ్ సౌత్ కిచెన్, బ్రూహౌస్‌ను ప్రత్యేకంగా నిలబెట్టేది దాని సమీకృత బ్రూహౌస్ కాన్సెప్ట్ ఇక్కడ, దక్షిణ భారత వంటకాలలోని కారం, పులుపు మరియు సుగంధభరితమైన రుచులకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేకంగా ఎంపిక చేసిన క్రాఫ్ట్ బీర్లను తయారు చేస్తారన్నారు. ఇక్కడి బ్రూ మాస్టర్లు ఒక ప్రత్యేకమైన బీర్ల జాబితాను అభివృద్ధి చేశారు, ఇది ఘాటైన ఊరగాయల నుండి ఆహ్లాదకరమైన కొబ్బరి ఆధారిత కూరల వరకు అన్నింటితోనూ చక్కగా జత కలుస్తుంది. పాతకాలపు దక్షిణ భారత సౌందర్యాన్ని ఆధునిక నగర శక్తితో మేళవించిన ప్రశాంతమైన, సమకాలీన వాతావరణంలో అతిథులు ఈ బీర్లను ఆస్వాదించవచ్చున్నారు.



# తల్లంపాడు హైవై జంక్షన్ లో 365 ఫుడ్ కోర్టు భారీ ప్రాజెక్ట్ కి భూమి పూజ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరం సమీపంలో తలంపాడు వద్ద నాగపూర్ హైవే సూర్యపేట హైవే జంక్షన్ వద్ద ఎస్వీఎస్ గ్రూప్ హోటల్స్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో 365 ఫుడ్ కోర్ట్ కి భూమి పూజ నిర్వహించారు. ఖమ్మం నగరంలో రెస్టిన్ హోటల్ అమ్మ హోటల్ తో జాతీయ అంతర్జాతీయ ఖ్యాతి సాధించిన శ్రీధర్ మరియు సామినేని రవి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో హోటల్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.గత 30 సంవత్సరాల అనుభవంతో చీఎ365దీదీ వైజాగ్ తో హైదరాబాద్ హైవే పక్కన సాకేత్ ఫిల్లింగ్ స్టేషన్ తల్లంపాడు జంక్షన్ నందు ఖమ్మం నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఖమ్మం కోదాడ సూర్యాపేట వారందరికి అందుబాటులో 365 రెస్టారెంట్ ను 50వేల చదరపు గజాలలో పెట్టాలని ఆలోచన రావడం చాలా ఆనందంగా ఉందని ఇందులో ఇంటర్నేషనల్ మ్యాపింగ్ హోమ్ థియేటర్ 40వీవీ థియేటర్ వెన్నపూస టిఫిన్ సెంటర్ వెజ్ ౚ నాన్ వెజ్ సపరేటు గా ఎవ్రీథింగ్ ఉంటాయన్నారు . ఒకే టేబుల్ పై ఐదుగురు సీఎంలకు సర్వీస్ చేసిన అనుభవం కలదన్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ మిత్ర గ్రూప్ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీస్ ఇన్చార్జి దయాకర్ రెడ్డి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ రాందాస్ నాయక్ సంద్ర వెంకట వీరయ్య భాగం హేమంతరావు బాలసాని లక్ష్మీనారాయణ మురళి రమేష్ రెడ్డి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు .

# మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కల్తీ, నాసిరక ఆహార తయారీ కేంద్రాలపై దాడి

### నాలుగు కేంద్రాలపై తనిఖీలు చేసిన పోలీసులు

### మొత్తం రెండు లక్షల విలువ చేసే వస్తువుల స్వాధీనం

గండిపేట(క్రైం మిర్రర్): మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆహార కల్తీ నివారణపై ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు, కుర్‌కురే తరహా చిరుతిళ్లు, మిల్ మేకర్, మిక్చర్ వంటి పదార్థాలను తయారు చేసే వివిధ నాలుగు ఆహార తయారీ కేంద్రాలలో తనిఖీలు చేపట్టారు. సుమారు రూ. రెండు లక్షల విలువైన కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాటేదాన్‌లో మారుతి ఫుడ్స్‌ను యజమాని సత్యజీ నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో కుర్‌కురే పోలో రింగ్స్ తయారు చేస్తున్నాన్నారు. 10



కుర్‌కురే ప్యాకెట్లు సుమారు రూ.15 వేల విలువ చేసే వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇండియన్ బేకరీ అండ్ స్వీట్స్ హౌస్‌ను యజమాని అథర్ రెహమాన్ స్వీట్లు, బేకరీ ఉత్పత్తులు తయారు చేస్తున్నారన్నారు. ఎనిమిది ట్రేల బిస్కెట్లు, ఇతర బేకరీ ఉత్పత్తులు సుమారు 15 వేల విలువైన వాటిని స్వాధీనం చేసుకున్నారు. బృందావన్ కాలనీ లక్ష్మిగూడలో కృష్ణ ఫుడ్ ప్రొడక్స్‌జి?టను యజమాని కృష్ణరాణిదాస్ మిక్చర్ పదార్థాలు తయారు చేస్తున్నారన్నారు. సుమారు 10 వేల విలువైన మిక్చర్, ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. లక్ష్మీగూడలో బిఎస్ ఫుడ్స్ ప్రొడక్ట్స్‌ను యజమాని బలవంత్‌రావు నిర్వహిస్తు మిల్ మేకర్, నల్లి పాపడ్‌లు తయారు చేస్తున్నారన్నారు. సుమారు 1.50 లక్షల మిల్ మేకర్, ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. తయారీ కేంద్రాల యజమానులపై సంబంధిత చట్టపరమైన నిబంధనల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# కల్తీ ఉత్పత్తులు, మసాలాలు తయారు చేస్తున్న రెండు కేంద్రాలపై దాడులు

**గండిపేట(క్రైం మిర్రర్):** కల్తీ ఉత్పత్తులు, మసాలాలు తయారు చేస్తున్న రెండు పరిశ్రమలపై హైదరాబాద్ ఫుడ్ అండట్రేషన్ సర్వైవ్ లెన్స్ టీం, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు చేశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని టాటానగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా ఫైన్ ట్రేడర్స్ పేరుతో చిన్న పిల్లలు ఎంతో ఇష్టంగా తినే కుర్ కురేను అపరిశుభ్ర వాతావరణంలో తయారు చేస్తున్నారు. కుర్ కురే తయారీలో కెమికల్స్ వాడుతున్నారు. పరిశ్రమలో గడువు తేదీ ముగిసిన మిర్చి పౌడర్, కలర్స్‌ను వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. 40 వేల విలువ చేసే ముడి సరుకును స్వాధీనం చేసుకోని నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాటేదాన్‌లో... కాటేదాన్ పారిశ్రామికవాడలో సిల్వర్ మసాలా ప్రాడక్ట్స్ తయారీ పరిశ్రమపై దాడులు నిర్వహించారు. పరిశ్రమలో మసాలాలు హానికరమైన రసాయన పదార్థాలు, నాణ్యతలేని, అపరిశుభ్రమైన పదార్థాలతో తయారు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పరిశ్రమపై దాడులు చేసి 40 వేల విలువ చేసే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడిని అదుపులోకి తీసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## విద్య ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని కానీ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలను ఉల్లంధిస్తూ నడిపిస్తున్నాయి

తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్(టిఎస్ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీనివాస్



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్య ప్రతి విద్యార్థి ప్రాథమిక హక్కు అని కానీ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలను ఉల్లంధిస్తూ నడిపిస్తున్నాయని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్(టిఎస్ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షులు ఎం.లక్ష్మీనివాస్ అన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 1, విద్యా హక్కు చట్టం(ఆర్‌టిఈ)ను ఉల్లంధిస్తూ నడుస్తున్నాయన్నారు. అనేక విద్యా సంస్థలు సరైన గ్రౌండ్లు లేకుండా, బీఈడీ అర్హత లేని ఉపాధ్యాయులతో, కనీస భద్రతా ప్రమాణాలు లేకుండా నిర్వహిస్తున్నారన్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా, ఇరుకైన గదుల్లో గాలి సరిగ్గా రాకుండా విద్యార్థులను ఉంచడం, శుభ్రత శానిటేషన్, తాగునీటి సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం, ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితులు విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతూ, సమాజ భవిష్యత్తుకు ముప్పుగా మారుతున్నాయన్నారు. ఈ వేసవి సెలవుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 1, ఆర్‌టిఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను గుర్తించాలన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, నాణ్యమైన విద్యను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. జూన్ నెలలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కఠిన చర్యలు తీసుకోని, తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఉన్న ఆందోళనలను నివారించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని సమాజం, మేధావులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి స్పందించాల్సిన సమయం వచ్చిందని అన్నారు.

## ఘనంగా వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి :** ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ దగ్గర ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ భద్రం జన్మదిన సందర్భంగా ఘనంగా కేక్ కటింగ్ చేయటం జరిగినది భద్రం గారు జన్మదిన సందర్భంగా కొంతమంది అనాధలకు పండ్లు బిర్యానీ ప్యాకెట్లు ఇవ్వటం జరిగినది ఈ ప్రోగ్రాం లో పాల్గొన్న సభ్యులు గౌరవ సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ వైస్ ప్రెసిడెంట్ పాషా ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ ట్రెజరర్ టు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసింహారావు మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు ఈసీ మెంబర్ అంజి వెంకటేశు ఫయాజ్ వడ్లకొండ శీను శ్రీకాంత్ దిలీపు పాల్గొనడం జరిగినది



# సమ్మె సైరన్ మోగించిన విద్యుత్ ఆర్టిసన్ ఉద్యోగులు

## విధులను బహిష్కరించి ఆందోళన బాట పట్టిన సిబ్బంది





**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన బాట పట్టారు. తెలంగాణ రాష్ట్రం విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన బాట పట్టారు. విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. ఆర్టిసన్ ఉద్యోగులలో విద్యార్హతలను బట్టి ఉద్యోగుల కన్వర్షన్ చేయాలి, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏపీఎస్ఇబి సర్వీస్ రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఓ అండ్ ఎం సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలన్నారు. 2016 డిసెంబర్ కన్నా ముందు నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తూ నేటికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిసన్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలన్నారు. 2026 పి ఆర్ సి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలన్నారు. ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం తక్షణమే అమలు చేయాలంటూ 10 యూనియన్లు జాయింట్ యాక్షన్ కమిటీగా తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ జాయింట్ యాక్షన్ కమిటీ (టీవిఎజెఏసి) గా ఏర్పడి ఆందోళన బాటపట్టారు. ఒకే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు రెండు విధానాలు ఎందుకు అంటూ వారు ప్రశ్నించారు రెగ్యులర్ ఉద్యోగులు చేస్తున్న ప్రతిపని ఆర్టిసన్ గా తాము కూడా చేస్తున్నామని అని పని ఒకటే అయినప్పుడు విధానాలు రెండు ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారు. ఆర్టిసన్ వ్యవస్థ ఏర్పడినప్పుడు 2016 డిసెంబర్ కటాఫ్ తేదీగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏదైనా కారణాల వల్ల అంతకంటే ముందుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఆర్టిసన్ గా నమోదు చేయించుకోలేకపోయారని కానీ వారిని కూడా ఆర్టిసన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంతో పోలిస్తే నేడు వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఎంతో మెరుగుపడిందని అది ఆర్టిసన్ ఉద్యోగుల పనికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలని తమ ప్రధాన ఉద్దేశం కాదని ప్రతి వినియోగదారుడు మాకు ఆప్తమిత్రుడు అని తెలిపారు. విద్యుత్ సంస్థ యాజమాన్యం మొండివైఖరి మరి ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. తమ డిమాండ్లను యాజమాన్యం ప్రభుత్వం ఆమోదం తెలిపేంతవరకు ఆందోళన విరమించేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందంటూ ఆర్టిసన్స్ ఈ సందర్భంగా ఆర్టిసన్ జేఏసీ నాయకులు హెచ్చరిస్తున్నారు.



## సేవాభావంతో ముందుకు సాగితే సమాజంలో గుర్తింపు

**గండిపేట(క్రైం మిర్రర్):** సేవాభావంతో ముందుకు సాగినప్పుడు సమాజంలో మెరుగైన గుర్తింపు లభిస్తుందని గోల్కొండ, గోషామహల్ ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చిన్ననాటి స్నేహితుడు అనేక సంవత్సరాల నుంచి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలలో బడుగు బలహీన వర్గాల సమస్యలతో పోరాడుతూ ఎస్సిఆర్‌పిఎస్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ పత్తి రాజుని, అతి చిన్న వయస్సులోనే అంబేద్కర్ బస్తీ నుంచి పంబాల రాజు అనేక ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ఎప్పటికప్పుడు ప్రశ్నించే మనస్తత్వం ఉన్నటువంటి యువ నాయకుడు, నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా ఎన్నుకోబడ్డ సందర్భంగా ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు దక్కించుకోని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి.బాబురావు, భీమయ్య, పెంటయ్య, ఎన్.రవీందర్, జ్ఞానేశ్వర్, ఎన్.స్వా, రఘుమారెడ్డి, జ్ఞానేశ్వర్, రాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, అనీష్ బి.రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐఎం నాయకుడు మజీద్ కు మాతృవియోగం

### నివాళులర్పించిన పార్టీ నాయకులు



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** చెరువుమాదారం గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) మండల నాయకుడు ఎస్.కె మజీద్ కు బుధవారం మాతృవియోగం కలిగింది. ఆయన మాతృమూర్తి ఎస్కే ఖాసింబి(82) గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మరణవార్త తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాసింబి పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో గ్రామంలో ఎర్రజెండా అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. నేడు ఆమె మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు, ఎరదేశి నరసింహారావు, మందడపు మురళీకృష్ణ, ఎస్కే మహిమూద్, పి కోటేశ్వరి, గ్రామ సర్పంచ్ అమరగాని ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఏదులాపురం 13వ వార్డుల్లో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డ్ మహాలక్ష్మి వెంచర్ ప్రాంతంలో కరెంటు లో వోల్టేజ్ సమస్యతో ప్రజల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 13 వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి దృష్టికి మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు సహకారంతో యుద్ధ పాదప్రతికన కరెంటు డిపార్ట్మెంట్ తో మాట్లాడి సమస్యను పరిష్కార మార్గం చూపారు. ఈ సందర్భంగా 13 వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరావు తంబూరు దయాకర్ రెడ్డికి మార్కెట్ చైర్మన్ హరినాథ్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ కందుకూరి శేషమ్మ- వెంకటనారాయణ ఎనిమిదో వార్డు కౌన్సిలర్ సుశీలమ్మ తనయుడు వెంకట్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీరుద్దీన్ హనుమంతరావు కృష్ణ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ

## మిర్యాలగూడలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా పంపిణీ -- చిన్నారులకు యూనిఫాం దుస్తులు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 8:** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) 211 మంది టీచర్లలో 194 మందికి సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సెల్‌ఫోన్లను లక్ష్యానికి అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాలు సమర్థంగా నిర్వహించడంలో ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. సీడీపీఓ రేఖల మమత మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ధి పొందుతున్న గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వరకు చిన్నారులు, మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు, కిషోర బాలికలకు సంబంధించిన వివరాలను ఎన్‌హెచ్‌టీఎస్ పోషణ ట్రాకర్ యాప్ ద్వారా నమోదు చేయడానికి ఈ సెల్‌ఫోన్లు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ప్రాజెక్ట్ పరిధిలోని 211 అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పరిధిలోని ఎనిమిది సెక్టార్ల సూపర్వైజర్లు బి. రాధిక, ఎం. నాగమణి, నజీమాబేగం మహమ్మద్, వాణి, హేమాదేవి, పద్మ, నిహారికతో పాటు మిర్యాలగూడ మండలం, పట్టణ పరిధి అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొందు పార్వతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంద్రపల్లి సైదమ్మ, ప్రమీల, ఎఐటీయుసి అధ్యక్షులు పద్మ హాజరయ్యారు. అదేవిధంగా దామరచర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు, చిన్నారులకు యూనిఫాం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఎన్. చంద్రకళ, సూపర్వైజర్లు రాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## దానవాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

### రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం మంజురుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ (2026) కార్యక్రమం మీర్పేట్ బిజెపి అధ్యక్షులు ముఖేష్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల కోసం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమం. ఇది పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ సిద్ధాంతం, సమగ్ర మానవతా దృష్టి మరియు సేవా భావాన్ని కార్యకర్తలలో పెంపొందించడం, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను లక్ష్యంగా పెట్టుకుని పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, సుల ప్రభాకర్, సోమేశ్వర్, గాజుల మధు, మద్ది రాజశేఖర్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌరీ శంకర్, మద్ది సబిత అమర్నాథ్ రెడ్డి, రజిని, నిఖిల్ సింగ్, వినయ్, రమేష్ ముదిరాజ్, గోపీనాథ్, కాశిరామ్ యాదవ్, జగన్ ముదిరాజ్, మల్లేష్, ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఆనంద్, సుభాష్, జెడి కుమార్, పవన్, భాస్కర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఎంపీడీఓ కార్యాలయంలో విజిలెన్స్ మెరుపు దాడులు

**కంప్యూటర్ డేటా, కీలక ఫైళ్ల స్వాధీనం -- నిధుల వినియోగంపై దర్యాప్తు**

**కలెక్టర్ టూర్‌తో గందరగోళం -- సిబ్బందిలో అయోమయం**

**బయోమెట్రిక్ హాజరు పట్టికపై ప్రత్యేక దృష్టి**

**విచారణ పూర్తయ్యాకే పూర్తి వివరాలు వెల్లడి**






**క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8 :** ఇబ్రహీంపట్నం మండల పరిషత్ (ఎంపీడీఓ) కార్యాలయం బుధవారం విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఉదయం కార్యాలయానికి చేరుకుని విస్తృత తనిఖీలు చేపట్టింది. కార్యాలయంలోని కంప్యూటర్లలో ఉన్న డేటా, కీలక ఫైళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పథకాల అమలు, ప్రభుత్వ నిధుల వినియోగంపై రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు వివరాలను కూడా పరిశీలించి అనుమానాస్పద అంశాలపై దృష్టి సారించారు. ఈ సమయంలో ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కింది స్థాయి సిబ్బందిని ప్రశ్నించారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని విజిలెన్స్ అధికారులు తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ వీక్ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎలిమినేడు గ్రామంలో పర్యటిస్తున్నారు. ఒకవైపు కలెక్టర్ పర్యటన, మరోవైపు విజిలెన్స్ దాడులతో పంచాయతీ కార్యదర్శులు గందరగోళానికి గురవుతున్నారు. గ్రామాల్లో నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొనాలా లేదా విజిలెన్స్ ఆదేశాల మేరకు మండల కార్యాలయానికి హాజరుకావాలా అన్న సందిగ్ధంలో సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం ఎంపీడీఓ శిక్షణ నిమిత్తం నగరంలో ఉండగా, మండల పంచాయతీ అధికారి గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కార్యాలయంలో కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే ఉండటంతో కీలక సమయంలో జరిగిన ఈ దాడులు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. సమీప ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఈ పరిణామాలు చర్చకు దారితీశాయి.

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అత్యాధునిక వసతులతో పోనేకల్లు లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**

**పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# దానవాయిగూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం మంజురుచేసిన ఇందిరమ్మ చీరలను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం దానవాయిగూడెంలో రేషన్ కార్డులు ఉన్న లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుశీబూరు దయాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూస్తోశీదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండల్ జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ హరినాధ బాబు, కార్పొరేటర్ లలితారాణి, చల్లా కృష్ణ, జంగం భాస్కర్, కృష్ణ గౌడ్, భట్టపోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

**బీజేపీ మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్**

**తుర్కయంజాల్, ఏప్రిల్ 8:** యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరుస్తుండటం అభినందనీయమని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బీజేపీ తుర్కయంజాల్ ఎలిమినేటి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన టీమ్ ఏఎన్ఆర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ మన్నెగూడ శివాజీ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ టీఏపీఎల్ వంటి టోర్నమెంట్‌లు యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికలుగా నిలుస్తాయన్నారు. ప్రధాని మోదీ సైతం ఖేలో ఇండియా ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్న నర్సింహారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం, దార వెంకటేశ్, నందగిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# 11 గ్రామపంచాయతీలు విలీనం

**చిట్యాల వ్యవసాయ మార్కెట్లో**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి 11 గ్రామపంచాయతీలను చిట్యాల వ్యవసాయ మార్కెట్ లో కలపడంతో హార్షం వ్యక్తం చేసిన చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి.చిట్యాల వ్యవసాయ మార్కెట్లో బుధవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత నెల 31న జీవో నెంబర్ 22ను విడుదల చేసి చిట్యాల మండలంలోని 11 గ్రామ పంచాయతీలు చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఉండేవి ఇప్పుడు ఆయా గ్రామపంచాయతీలు పెద్ద కాపర్తి,చిన్న కాపర్తి,ఏపూరు,పిట్టంపల్లి,వెలిమినేడు, గుండ్రంపల్లి,పేరేపల్లి, సుంకేనపల్లి,బోయగుబ్బ ఆరెగూడెం,బొంగొనిచెరువు గ్రామాలను చిట్యాల వ్యవసాయ మార్కెట్ లో విలీనం చేయడం జరిగింది అన్నారు.ఈ విలీనం ప్రక్రియ పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తెలంగాణ ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీ జానయ్య మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జయ శ్రీనివాస్ కి దళిత రత్న అవార్డు ..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర:** ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జయ శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా చేస్తున్న సేవ కార్యక్రమాలను గుర్తించి ప్రభుత్వం అధికారికంగా దళిత రత్న అవార్డు ను తేదీ 08-04-2026 ఉదయం మంత్రి నివాసం లో అడ్లూరి లక్ష్మణ్ , మరియు ఎస్ సి ఆర్ పి ఎస్ అధ్యక్షులు సుదర్శన్ బాబు , ఉప అధ్యక్షులు రుద్రారం శంకర్ ల చేతులమిదిగా అవార్డును జయశ్రీనివాస్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పలువురు ప్రముఖులు, ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# అవినీతిపై అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిజా నిజాలు నిగ్గు తేల్చాలీ



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్పేట్ కు సంబంధించి జరిగిన అవినీతిపై మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో, ఇటీవల బడంగ్పేట్ కార్పొరేషన్ లో పెద్ద ఎత్తున 150 కోట్ల అవినీతి జరిగిందని, పదిమంది అధికారులను సస్పెండ్ చేయడం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున జరిగిన అవినీతిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ ఇంచార్జ్ కేఎల్ఆర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్, కార్పొరేటర్లు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తూ, ఇటీవల సస్పెండ్ అయిన డిసి సరస్వతి స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు ఎవరి మద్దతుతో ఈ అవినీతి జరిగిందో మీడియా ముందు వెల్లడించాలని, ఇంత పెద్ద ఎత్తున 150 కోట్ల రూపాయల అవినీతిపై అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నిజా నిజాలు నిగ్గు తేల్చకుండా, ప్రతిపక్షాలపై బురదజల్లే కార్యక్రమం చేయడంలో ఉన్న మతలబు ఏంటని, గతంలో 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలన ఇప్పుడున్న రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఏ విధంగా ఉందో అన్ని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని, గతంలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అవినీతి ఏరులై పారుతుందని, ఈ 150 కోట్ల అవినీతిలో ఎంతటి పెద్దలు ఉన్న ఎంక్వయిరీ చేసి దోషులను శిక్షించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ సుర్ణగంటి అర్జున్, మాజీ కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, శ్రీనివాసరాజ్, మహిపాల్, పుట్టగళ్ల సంతోష్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా హఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :ఎన్ ఎం జి చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు హఫీజ్ పేట్ డివిజన్ యువనాయకుడు నిమ్మల ధాత్రీనాథ్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు మియాపూర్ లోని అయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కేక్ కట్ చేసి, శాలువాల తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఏ స్వార్థం లేకుండా ప్రజల కష్టాలు తీర్చే నాయకుడు ధాత్రినాథ్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ పి ఎంపి వైద్యుల సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రమేష్ గౌడ్ , జనప్రియ శ్రీనివాస్, గౌతమ్, హరికృష్ణ, రామకృష్ణ, సుధాకర్, సుధీర్,విజయ్, విష్ణు, శ్రీచరణ్, తరుణ్, విల్సన్ , సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, బండి రామకృష్ణ గౌడ్, జెల్ల విజయ్ కుమార్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 గురువారం 9-4-2026

# సోయాబీన్ పంట పరిశోధనలు, సాగుపై వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

# ప్రారంభమైన మూడు రోజుల వార్షిక సమావేశాలు

## రెండో రోజు సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్



**గండిపేట(క్రైం మిర్రర్):** సోయాబీన్ పంట పై 56వ అఖిలభారత సమన్వయ పరిశోధన పథకం వార్షిక సమావేశాలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఇండోర్ లోని జాతీయ సోయాబీన్ పరిశోధనా సంస్థ సంయుక్తంగా ఈ సమావేశా లను నిర్వహిస్తోంది. ఈ సమావేశాల రెండవ రోజున రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని, అలాగే సోయాబీన్ పంట విస్తీర్ణం పెంపునకు కూడా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించారు. పంటల మార్పిడిలో భాగంగా ప్రత్యామ్నాయ పంటగా సోయాబీన్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. సోయాబీన్ పంట ఉత్పాదకతలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉన్నప్పటికీ, పంట విస్తీర్ణంలో కొంత వెనుకబడి ఉందని, 2047 కల్లా సోయాబీన్ విస్తీర్ణం కూడా గణనీయంగా పెంచేందుకు తగిన కృషి చేస్తామని తెలిపారు. సోయాబీన్ పంటలో అధిక దిగుబడి, ఉత్పాదకత నిచ్చే వంగడాల రూపకల్పన జరగాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తద్వారా రైతులకు ఆదాయం పెరగడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. అలాగే వాతావరణ మార్పులను తట్టుకునే వంగడాల అభివృద్ధి ఎంతో అవసరమని, అధిక నీటి ఒత్తిడిని తట్టుకునే రకాల రూపకల్పన కూడా సోయాబీన్ లో అవసరం ఉందని ఆయన వివరించారు. ఈ మూడు రోజుల సమావేశాల్లో వచ్చే సూచనలను రాష్ట్ర ప్రభుత్వం స్వీకరిస్తుందని చెప్పారు. సోయాబీన్ అఖిల భారత సమన్వయ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే హెచ్ సింగ్ ప్రాజెక్ట్ పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రపంచంలో సోయాబీన్ విస్తీర్ణం ఉత్పత్తిలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, ఉత్పాదకతలో మాత్రం వెనకబడి ఉందని తెలిపారు. సోయాబీన్ పంట సాగులో 1999 వ సంవత్సరం గోల్డెన్ పీరియడ్ అని చెప్పవచ్చని, ఆ ఏడాది ఎంతో పురోగతిని సాధించినట్లు వివరించారు. సోయాబీన్ సాగులో అనేక ఒడిదుడుకులు ఉన్నాయని, ఒక స్థిరత్వాన్ని చేరుకోలేకపోతున్నట్లు తెలియజేశారు. సోయాబీన్ ఉప ఉత్పత్తులను కేవలం పశుదానాగా మాత్రమే వాడుతున్నారని, అయితే ఇది ప్రోటీన్ రూపంలో ఆహారంగా పొందడానికి అనుకూలమని, ఇందులో ఎన్నో పోషకాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సోయాబీన్ పంట సాగు వల్ల భూసారం పెరగడమే కాకుండా, ప్రకృతి వైపరీత్యం తట్టుకునే సహజత్వాన్ని కలిగిన గుణం ఉందని వివరించారు. పంట విస్తీర్ణం పరంగా తెలంగాణ వెనుకబడి ఉన్నప్పటికీ, ఉత్పాదకతలో మాత్రం ముందంజలో ఉందని వివరించారు. 2047 సంవత్సరాని కల్లా దేశంలో40 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించడమే కాకుండా, 30 క్వింటాళ్ల ఉత్పాదకతను సాధించేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు ఆయన తెలియజేశారు. సోయాబీన్ పంటపై జరుగుతున్న ఈ మూడు రోజుల సమీక్ష సమావేశాలకు సంబంధించిన వివరాలను విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ బలరాం వివరించారు. ఈ కార్యక్రమంలో భారతనూనె గింజల పరిశోధన సంస్థ సంచాలకులు డాక్టర్ ఆర్కే మాతూర్, మాజీ ఉపకులపతి ఎస్ కె రావు తదితరులు పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ సమన్వయ పథకం వార్షిక సమావేశంలో పాల్గొంటున్నారు. ఈ సమావేశాలు రేపటితో ముగుస్తున్నాయి.



## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

### రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 8: గత రెండు దశాబ్దాలుగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపిస్తూ స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ ఆధ్వర్యంలోని విద్యుత్ కార్మిక సంఘాలు, 2117 యూనియన్, టీఆర్‌యూఎస్‌కేవి, ఐఎన్‌టీయూసీ 327 యూనియన్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మల్లేష్, గౌతంరెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 23 వేల మంది బిల్ కలెక్టర్లు, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని తెలిపారు. ఈలోగా కొంతమంది కార్మికులు మరణించగా, మరికొందరు రిటైర్డ్ అయ్యారని చెప్పారు. ప్రస్తుతం మిగిలిన సుమారు 18 వేల మంది కార్మికులకు ఇప్పటికీ రెగ్యులరైజేషన్ జరగకపోవడం దురదృష్టకరమన్నారు. వీరిలో చాలామంది ఐటీఐ వంటి సాంకేతిక విద్యార్హతలు కలిగిన వారేనని, అయినప్పటికీ వారికి కన్వర్షన్ ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. జీఓఎంఎస్ నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని ఆరోపించారు. బిల్ కలెక్టర్లకు అమలు చేస్తున్న పీస్‌రేట్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, అందరికీ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక సంఘాల నాయకులు ఎన్. రాము, ఆదిరెడ్డి, సైదులు, రాజేశ్వర్, ఫసియుద్దీన్, సీఐటీయూ నాయకులు ఎం. రవినాయక్, సీపీఎం నాయకులు మంగారెడ్డి, ఆర్. పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీ అభివృద్ధికి కృషి



**హైదరాబాద్, ఏప్రిల్ 8:** బడంగ్‌పేట సర్కిల్ పరిధి బాలాపూర్ పద్మావతి కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ అధ్యక్షుడిగా హైకోర్టు అడ్వకేట్ పి.రాజేందర్, ఉపాధ్యక్షుడిగా చెన్నారెడ్డి, జనరల్ సెక్రటరీగా బొడ్డు విశాల్, జాయింట్ సెక్రటరీగా కరుణాకర్, ట్రెజరర్‌గా సాయికుమార్, మహిళా రిప్రజెంటేటివ్స్‌గా స్రవంతి, పూజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నీమ్‌చంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సాయంతో కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు.

## పశువుల రోడ్డు ప్రమాదాల నివారణకు గేదల కొమ్ములకు రేడియం స్టికర్స్.

### మునగాల ఎస్ ఐ రామకృష్ణారెడ్డి



**మునగాల ఏప్రిల్ 08 ( క్రైమ్ మిర్రర్) :** మునగాల మండల పరిధి జాతీయ రహదారి 65 పై వేసవికాలంలో పశువుల వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా మునగాల మండల పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మునగాల మండల పరిధి జాతీయ రహదారి 65 పై ప్రతి వేసవికాలంలో రాత్రిళ్ళు అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి పశువులు, ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారని దీనిని నివారించడం కోసం మునగాల పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ నరసింహ గారు ఆదేశించారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకొని మునగాల మండల పోలీసులు ఈరోజు ముకుందాపురం గ్రామంలో గేదెలకు రెడ్ రేడియం స్టిక్కర్లు అందించడం జరిగింది ఈ రెడ్ రేడియం స్టిక్కర్లు వల్ల రాత్రిళ్ళు వాహనదారులకు పశువులు కనిపించి ప్రమాదాలను తప్పించవచ్చని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాములమ్మ మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్, జాతీయ రహదారుల అధికారి ఫణీంద్ర, మునగాల పశువు వైద్యాధికారి భాస్కర్, హరిత, నరసింహారావు, గోపాలమిత్ర నాగరాజు సైదులు ఉన్నారు.

# బంగారు నగల కోసం వృద్ధురాలిని హత్య చేసిన నిందితులు

### హత్య కేసును ఛేదించిన పోలీసులు.

### హత్య కేసు వివరాలు వెల్లడించిన పరిగి డిఎస్పి శ్రీనివాస్ సీఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ వి రమేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** బంగారు వెండి నగల కోసం ఆశపడి ఓ వృద్ధురాలిని హత్య చేసి కటకటాల పాలైన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన వికారాబాద్ జిల్లా పరిగి సర్కిల్ పరిధిలోని కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. పరిగి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత నాలుగు రోజుల క్రిందట అంటే ఏప్రిల్ 5 ఆదివారం నాడు గండ్వీడ్ మండలం పగిడ్యాల్ గ్రామానికి చెందిన బాపనిపల్లి లక్ష్మి (మృతురాలి కూతురు) ఫిర్యాదు మేరకు కుల్కచర్ల పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 54/2026 కింద మహిళా గల్లంతు అయినా కేసుగా నమోదు చేసి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు వివిధ కోణాలలో విచారణ జరిపినప్పుడు బండ వెలికిచర్ల గ్రామానికి చెందిన చీపిరి మంజుల (35) ఆమె భర్త చీపిరి భీరయ్య అలాగే వారి బంధువైన కోడిగంటి అరుణ్ కుమార్ ముగ్గురు కలిసి ముందస్తు పథకం ప్రకారం మృతురాలు కొత్తభావి వెంకటమ్మ(67)కు మద్యం తాగించి, తిరుమలాపూర్ గ్రామ పరిధిలో గల అడవి ప్రాంతానికి తీసుకెళ్లి చున్నీతో గొంతు నులిమి హత్య చేశారు. ఆమె వద్ద ఉన్నా బంగారు వెండి ఆభరణాలు సెల్ ఫోన్ దొంగిలించినట్లు బయటపడింది. ఈ యొక్క నేరాన్ని మరుగు పరుచుటకు అంటే ఎలాంటి ఆనావాలు లేకుండా నిందితులు శవాన్ని అడవి ప్రాంతంలో రాళ్ల మధ్యలో వేసి పెట్రోల్ పోసి కాల్చివేసినట్లు వెల్లడైంది. అనంతరం దొంగిలించిన ఆభరణాలు సెల్ ఫోన్లను కామన్ పల్లి గ్రామంలో దాచి నట్లు తెలిసింది. ఏప్రిల్ 8 నాడు నిందితులు చీపిరి మంజులను పోలీసులు తమదైన శైలిలో విచారించగా తను నేరాన్ని ఒప్పుకోండి ఆమె ఇచ్చిన సమాచారం ఆధారంగా మిగతా నిందితులను కూడా పోలీసులు అదుపులోనికి తీసుకొన్నారు. ముగ్గురిని కలిసి ఈ నేరాన్ని చేసినట్లు ఒప్పుకోవడం జరిగింది. ఈ కేసులో మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో లభించిన ఫిర్యాదు దారులు మృతురాలి కూతురు లక్ష్మి కొత్త చీర ముక్కల ద్వారా తన తల్లిగా గుర్తించారు. నేరస్తుల నుండి దొంగిలించిన నగలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసును వేగంగా ఛేదించిన కుల్కచర్ల ఎస్సై వి రమేష్ కుమార్ ను పోలీసు సిబ్బందిని డి.ఎస్.పి శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ శంకరయ్య, సిసిటిఎన్ఎస్ రైటర్ రాఘవేందర్, పోలీస్ కానిస్టేబుల్ భూపాల్ రెడ్డి, శివ, గోపాల్, మొగులయ్య, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవి రావు.. పాతవి పెరగవు

## తెలంగాణలో పెన్షన్ ల కోసం నిరుపేదల ఎదురుచూపులు!




**తెలంగాణ బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ రాజ్య స్థాపనే ధ్యేయమని, ప్రకటించుకున్న ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో నిరుపేదలు, వృద్ధులు, వికలాంగుల పట్ల, అనుసరిస్తున్న తీరు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.! ఎన్నికల వేళ ఆకాశమే హద్దుగా హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆచరణలో మాత్రం, పెన్షన్ పంపిణీని అటకెక్కించడం గమనార్హం. గత కొంతకాలంగా రాష్ట్రంలో కొత్త పెన్షన్ ల మంజూరు, ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడంతో, వేలాదిమంది అర్హులు కార్యాలయాల చుట్టూ, కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతోంది. ఒకవైపు పెరుగుతున్న ధరలతో సామాన్యుడి నడ్డి విరుగుతుంటే, మరోవైపు వస్తున్న పింఛన్లను పెంచుతామన్న వాగ్దానం అటకెక్కింది. ప్రస్తుత అరకొర మొత్తంతోనే పూట గడవడమే కష్టతరంగా మారింది. భర్తలు చనిపోయి చివరికి వితంతువులు కూడా, చనిపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రజలంటున్నారు..ముఖ్యంగా వికలాంగుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. సదరం సర్టిఫికేట్ల గడువు ముగిసిందన్న నెపంతో, వేలాది వికలాంగులకు పింఛన్లు నిలిపివేసింది. తిరిగి వారు వైద్య పరీక్షలు చేయించుకుని, కొత్త సర్టిఫికేట్లు సమర్పించినా పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తోంది. శారీరక వైకల్యంతో బాధపడుతున్న వారు, తమ జీవనాధారం కోసం అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా, కనికరం చూపని పాలనా యంత్రాంగంపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతుంది. సాంకేతిక కారణాలు, బడ్జెట్ సాకులు చూపుతూ, పేదల నోటికాడ బుక్కను దూరం చేయడం, ప్రభుత్వానికి తగునా అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. పెంచిన పెన్షన్ ల ఊసే లేదు, కొత్త దరఖాస్తుల ఆమోదం లేదు, ఉన్న పెన్షన్ పునరుద్ధరణలో చిక్కుముడులు వీడటం లేదని ప్రజలు వాపోతున్నారు. అసలు ప్రభుత్వం దృష్టిలో సంక్షేమమంటే, కేవలం ప్రచారానికే పరిమితమా లేక నిజంగానే క్షేత్రస్థాయిలో అట్టడుగు వర్గాలకు, అండగా నిలవడమా అనే అనుమానాలు వస్తున్నాయి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలని, ఆగిపోయిన వికలాంగుల పింఛన్లను బకాయిలతో సహా చెల్లించాలని, తద్వారా రాష్ట్ర ప్రజల గోసను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, పౌర సమాజం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది. తక్షణమే స్పందించి ఈ సంక్షోభానికి చరమగీతం పాడకపోతే, పేదల ఆకలి మంటలు పాలకులకు హెచ్చరికగా మారుతాయనడంలో సందేహం లేదు..

## ధర్మోజి గూడెం గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు

**చౌటుప్పల్, ఏప్రిల్ 8,క్రైమ్ మిర్రర్ :** సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం "పోరుబాట" లో భాగంగా చౌటుప్పల్ మండలం,ధర్మోజి గూడెం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై సర్వే చేసిన అనంతరం పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇస్తానన్న హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామంలో స్థానిక సమస్యలు ధర్మోజి గూడెం నేషనల్ హైవే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలన్నారు. ధర్మోజి గూడెం నుంచి దోతి గూడెం వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారిందని దాన్ని పూర్తి చేయాలన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు, నీటి సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామంలో దోమల సమస్యతో ప్రజలు డెంగ్యూ, మలేరియా రోగాలకు గురవుతున్నారని తక్షణమే మండల అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొంతం సుశీల, సిపిఎం శాఖ కార్యదర్శి కొంతం శ్రీనివాస్ రెడ్డి, పగిళ్ల శశిరేఖ, పకీరు ఇందిరమ్మ,జంగం అంజయ్య,చెరుకు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.